# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

మంగళవారం | 4 | ఆగస్టు | 2026 | పేజీలు: 13


## 15వరకు పంట బీమా గడువు పొడిగింపు



8లో



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

పి.మీరాహుస్సేన్ ఖాన్

- పీజీఆర్ఎస్‌లో 189 వినతుల స్వీకరణ
- పెండింగ్ అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి
- ప్రతి అర్జీదారుతో మాట్లాడిన తర్వాతే నివేదికలు ఇవ్వాలి
- భూ, సర్వే సమస్యలు, ఎరువుల పంపిణీ, ఫార్మ్ పాండ్స్ పనులపై జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఆదేశాలు

7లో

-విజయవాడ, మనంబ్యూరో



6లో

## పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలి

- నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేయాలి
- జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

## ఇండియా స్కిల్స్ పోటీలకు సిద్ధం కండి..!

6లో

- ఇండియా స్కిల్స్ పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలి
- 63 నైపుణ్యాల విభాగాల్లో ప్రతిభ చాటుకునే సువర్ణావకాశం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



## కేదారేశ్వరపేటలో ఎంపీ కేశినేని చిన్ని జన్మదిన వేడుకలు




**గాంధీనగర్ ఆగస్టు 3 మనం న్యూస్ :** విజయవాడ 34వ డివిజన్ కేదారేశ్వరపేట బాలాజీ టీ స్టాల్ సమీపంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలను 34వ డివిజన్ మాజీ అధ్యక్షుడు షేక్ హబీబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా రాష్ట్ర కార్యదర్శి ఆషా, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆషా, ఫతావుల్లా మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎంపీ కేశినేని చిన్ని నిరంతరం సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అన్సారీ, కొర్లగంటి వీరబాబు, పులి నాగరాజు, సయ్యద్ ఫయాజ్ హుస్సేన్, దుర్గారావు, లడ్డు, సాల్మన్ రాజ్, మార్కాపూర్ హలీంబి తదితరులు పాల్గొన్నారు.

# కేశినేని చిన్ని జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**కూటమి నేతలతో కలిసి కేక్ కట్ చేసి విజయవాడ ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ,ఆగష్టు3(మనం న్యూస్):** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని పుట్టినరోజు వేడుకలు నందిగామ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నియోజకవర్గ పరిశీలకులు తల్లా వెంకటేష్ యాదవ్, కూటమి నేతలు, కార్యకర్తలతో కలిసి వారి కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎంపీ కేశినేని శివనాథ్ చిన్నికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని చేస్తున్న కృషిని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభినందించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్న నేపథ్యంలో, ప్రజా ప్రతినిధులంతా సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గాల అభివృద్ధికి మరింత కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి నాయకత్వం, కార్యకర్తల మధ్య ఐక్యతను చాటుతూ నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఎంపీ కేశినేని చిన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషా లతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్డీవోకి వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు



**నందిగామ, ఆగష్టు3(మనం న్యూస్):** సిపిఎం టౌన్ కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ నందిగామ టౌన్ గాంధీ సెంటర్ నుండి ప్రధాన హైవే వరకు రోజు విద్యార్థులు,సామాన్యులు గాంధీ సెంటర్ నుండి కలిపే రహదారి దాదాపు 2 కి.మీ పొడవు ఉంది.ఈ రోడ్డు గత 3సంవత్సరాలుగా పూర్తిగా పాడైపోయి గుంతలమయంగా ఉంది.వర్షాకాలంలో బురద,నీరు నిలవడం వల్ల ఆటోలు, అంబులెన్సులు,బస్సులు రావడం లేదు. ఎండాకాలంలో దుమ్ము, రాళ్ళు వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.వీటివల్ల వస్తున్న చాలా ఇబ్బందులు వస్తున్నాయి. విద్యార్థులు స్కూల్,కాలేజీకి వెళ్లే పిల్లలు రోజూ కింద పడుతున్నారు. ఇప్పటికే మేము పలుమార్లు అధికారులకి వినతులు ఇచ్చాము.కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.రహదారిని వెంటనే కొత్తగా బ్లాక్ టాప్ రోడ్డు వేయించి,రెండు వైపులా డ్రైనేజీ,వీధి లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా మా న్యాయమైన డిమాండ్ ను పరిగణలోకి తీసుకుని త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపినాయక్, హసేన్,లాజర్,ప్రజా సంఘాల నాయకులు షేక్.కాజు, హసేన్,ఉదయ్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్**



జగ్గయ్యపేట ఆగస్టు 3 మనం న్యూస్: అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్రతో కలిసి జగ్గయ్యపేట పట్టణంలోని మిట్టగూడెం 58, 59 బూత్ల పరిధిలో నిర్వహించిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ఎవరికైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వచ్చిన పలు ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రజా సంక్షేమం కోసం ఎలాంటి కష్టాలనైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎక్కడా వెనకడుగు వేయడం లేదని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆదాయ వనరులు తక్కువగా ఉన్నప్పటికీ, అభివృద్ధి మరియు సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రజలు అందిస్తున్న సంపూర్ణ సహకారమే ప్రభుత్వానికి అతిపెద్ద బలమని అన్నారు. అభివృద్ధి విషయంలో గతంలో ఎన్నడూ లేనంతగా గుంతలు లేని రహదారుల నిర్మాణం చేపట్టామని చెప్పారు. అలాగే అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామని, తాజాగా భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. ఒకప్పుడు పట్టిసీమ ప్రాజెక్టుపై విమర్శలు చేసినవారే నేడు దాని ప్రయోజనాలను చూస్తున్నారని పేర్కొన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు అందుతోందని, త్వరలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతమిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర,వార్డు కౌన్సిలర్ గోట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు,దువ్వాల రామకృష్ణ, సంగెపు బుజ్జిబాబు, నకిరకంటి వెంకట్,షేక్ అక్బర్, షేక్ మదార్ సాహెబ్, సయ్యద్ ఉమ్మర్ , మల్లెల కొండయ్య, కర్ల జోజి, ముళ్ళపూడి అప్పారావు, కావేటి కృష్ణ, గంజనబోయిన శ్రీను, షేక్ ఇజాజ్, షేక్ షబ్బు, ఎస్ ఎల్ టి బాల, రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సామాన్య, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం



**రైతు బజార్‌లో సబ్సిడీ రైస్ స్టాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

జగ్గయ్యపేట: ఆగస్టు 3 మనం న్యూస్: సామాన్య, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం అందించే లక్ష్యంతో ప్రభుత్వం రైతు బజార్లలో బియ్యం కౌంటర్లను ఏర్పాటు చేసిందని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని రైతు బజార్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక రైస్ స్టాల్ను సోమవారం శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ రైతు బజార్తో పాటు రైస్ మిల్లుల అవుట్లెట్ స్టోర్ల ద్వారా కూడా తగ్గింపు ధరలకు బియ్యం విక్రయాలను ప్రారంభించినట్లు తెలిపారు. బహిరంగ మార్కెట్లో స్టీమ్డ్ బియ్యం కేజీ రూ.62 పలుకుతుండగా, ఇక్కడ ప్రత్యేక కౌంటర్ ద్వారా కేవలం రూ.52కే అందజేస్తున్నామని వివరించారు. అదేవిధంగా, రా బియ్యం బహిరంగ మార్కెట్లో రూ.58 ఉండగా, రైతు బజార్లో రూ.50కే లభిస్తుందని పేర్కొన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ రైతు బజార్కు వచ్చి ఈ సదుపాయాన్ని పొందవచ్చని, ఈ మంచి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వారికి ఉపయోగపడే విధంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శిరీష , మునిసిపల్ చైర్మన్ రాఘువేంద్రా , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, డిటి పిడిఎఫ్ వెంకట్ , రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాసరావు , రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ వెంకటరమణ, సిబ్బంది, స్టాల్ నిర్వాహకులు, పలువురు వినియోగదారులు పాల్గొన్నారు.

# విద్యార్థి యువజనలతో రౌండ్ టేబుల్ సదస్సు

**మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు**

**పాల్గొన్న నియోజకవర్గ యువజన విద్యార్థి నాయకులు**



**నందిగామ, ఆగష్టు3(మనం న్యూస్):** డీఎస్సీ నియామకాలలో జరిగిన అక్రమాల గురించి సిబిఐ ఎంక్వైరీ జరపాలని, ఈ అక్రమాలకు కారకుడైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. నిరుద్యోగ భృతి 3000/- వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఇటీవల నీట్ పరీక్షల పేపర్ లీకేజీ పై జెన్ జెడ్ పోరాటం తో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి సిబిఐ ఎంక్వయిరీ చేసి కారుకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని దీనికి బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసారాని పేర్కొన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ లో భాగస్వామి అయిన తెలుగుదేశం ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగాల నియామక పరీక్ష డీఎస్సీ అక్రమాలకు పాల్పడిన బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రభుత్వమే జీవోలు మార్చి అనర్హులకు ఉపాధ్యాయ పోస్టులను కట్టబెట్టిందని అన్నారు. వారి విధానాల వలన ప్రతిభ కలిగిన నిజమైన డీఎస్సి అభ్యర్థులకు అన్యాయం చేసారాని పేర్కొన్నారు.ఈ అభ్యర్థులందరూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కలిసి తమకు జరిగిన నష్టం పై మద్దతుగా నిలవాలని వారు అభ్యర్థించారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి సంపూర్ణ మద్దతుగా నిలిచి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం వలన కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి గురి చేస్తున్నాయని పేర్కొన్నారు.నిరుద్యోగ యువతకు 3000 రూపాయల నిరుద్యోగ భృతిని కల్పిస్తామని ఎన్నికల్లో ముందు వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం ఆ వాగ్దానాన్ని విస్మరించారని ఆయన పేర్కొన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకూ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి యువజన విభాగాలు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 6 తేది నుండి పదో తేదీ వరకు నియోజకవర్గ కేంద్రాల్లో రిలే నిరాహార దీక్ష చేపట్టనుందని ఆయన తెలిపారు. ఈ సదస్సు లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విద్యార్థి విభాగాల నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు పాల్గొని వారి సందేశాలను తెలిపారు.

# ప్రజలపై ధరల భారం తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**▸▸ రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందుబాటులోకి..**

**▸▸ నందిగామ రైతు బజార్లో నూతన రైస్ షాప్ ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

నందిగామ,ఆగష్టు3(మనం న్యూస్)ః పేద, మధ్యతరగతి కుటుంబాలపై నిత్యావసర వస్తువుల ధరల భారం తగ్గించి, ప్రజలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా నందిగామ రైతు బజార్లో నూతన రైస్ షాపు నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 130 రైతు బజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ ధరకే బియ్యం విక్రయాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో కిలో రూ.62 వరకు ఉన్న బిపిటి సూపర్ ఫైన్ బియ్యం రూ.52కే, అలాగే మార్కెట్లో సుమారు రూ.58 ధర పలుకుతున్న గ్రేడ్-1 రా రైస్ను రూ.50కే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. నిత్యావసర ధరలు పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు ఈ నిర్ణయం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నిర్ణయం తీసుకుంటోందని ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూనే, మరోవైపు పేదలపై ఆర్థిక భారం తగ్గించేలా సంక్షేమ, ప్రజా ప్రయోజన కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత పాలనలో ప్రజల సమస్యలను పట్టించుకోని పరిస్థితులు ఉండేవని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల ప్రభుత్వం - ప్రజల కోసం ప్రభుత్వం అనే నమ్మకాన్ని నిలబెట్టుకుంటో ందని అన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందించే ఈ అవకాశాన్ని నందిగామ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ గారు, ఆర్డీవో అనిల్ కుమార్, ఎమ్మార్వో సురేష్ బాబు, కూటమి నేతలు, అధికారులు, రైతు బజార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15లోగా పనులు పూర్తి చేయాలి



**▸▸ ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి పనుల పరిశీలనలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్**

విజయవాడ ఇంద్రకీలాద్రి, ఆగస్టు 3 (మనం న్యూస్)ః ఇంద్రకీలాద్రిపై కొనసాగుతున్న నూతన లడ్డూ పోటు, అత్యాధునిక అన్నప్రసాద భవనాల నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ కె. రామచంద్ర మోహన్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన, అన్ని పనులను ఆగస్టు 15 నాటికి పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు .లక్షలాది మంది భక్తులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కమిషనర్ పరిశీలించారు. నూతన లడ్డూ పోటు భవనంలో నిర్మాణ నాణ్యత, విద్యుదీకరణ పనులను, అన్నప్రసాద భవనంలో భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, లడ్డూ పోటు, అన్నప్రసాద భవనాల నిర్మాణ పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. సివిల్, ఇంజినీరింగ్, ఫినిషింగ్ పనులను ఆగస్టు 15లోగా పూర్తిచేసి వినియోగానికి సిద్ధం చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.రాబోయే పవిత్ర శ్రావణ మాసంలో ఇంద్రకీలాద్రికి భక్తుల రద్దీ అధికంగా ఉండనున్న నేపథ్యంలో ఈ రెండు భవనాలను ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని కమిషనర్ తెలిపారు. కొత్త అన్నప్రసాద భవనం అందుబాటులోకి వస్తే అన్నప్రసాద వితరణ మరింత సజావుగా సాగడంతో పాటు, లడ్డూ పోటు ప్రారంభమైతే ప్రసాదాల తయారీ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్, దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ జి.వి.ఆర్. శేఖర్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎల్. రమాదేవి, దేవస్థాన ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతన్న పొలాలకు జలకళ.. కూటమి పాలనలో సాగునీటి భరోసా

**▸▸ పెద్దవరం వేదికగా 1,682 ఎకరాల ఆయకట్టుకు ఎత్తిపోతల పథకం ప్రారంభం..**

**స్విచ్ ఆన్ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ, ఆగష్టు3(మనం న్యూస్)ః కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం, సాగునీటి వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో కేత వీరునిపాడు -గుత్తవారిపాలెం ప్రాంతాలకు సంబంధించిన 1,682 ఎకరాల ఆయకట్టు ఎత్తిపోతల పథకాన్ని నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. సాగునీటి కోసం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఎత్తిపోతల పథకం ద్వారా 1,682 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి ప్రయోజనం కలగడంతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి రంగానికి కూటమి ప్రభుత్వం కొత్త ఊపిరి పోస్తోందని, రైతుల పొలాలకు నీరు అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. నందిగామ నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు తోడు.. స్థానికంగా సాగునీటి వసతుల మెరుగుదలకు కూడా పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల కళ్లలో ఆనందం.. పొలాల్లో పచ్చదనం.. ఇదే కూటమి ప్రభుత్వ అభివృద్ధి పాలనకు నిదర్శనమని అన్నారు. నందిగామ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, వివిధ రాష్ట్రా కార్పొరేషన్ల డైరెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్‌కుమార్ మృతికి బొండా ఉమా సంతాపం



విజయవాడ, ఆగస్టు 3 (మనం న్యూస్)ః 36వ డివిజన్ గాంధీనగర్లోని పాపులర్ షూమార్ట్ అధినేత చుక్కపల్లి పిచ్చయ్య మూడో కుమారుడు చుక్కపల్లి విజయ్కుమార్ ఆకస్మిక మృతి పట్ల ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.సోమవారం విజయ్కుమార్ పార్థివ దేహాన్ని సందర్శించిన బొండా ఉమా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. విజయ్కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగి ఉండాలని, భగవంతుడి ఆశీస్సులతో వారు ఈ విషాదం నుంచి త్వరగా కోలుకోవాలని బొండా ఉమామహేశ్వరరావు ఆకాంక్షించారు.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారికి శాకంబరి అలంకారం



నందిగామ,ఆగస్టు3(మనం న్యూస్)ః నందిగామ ఎలోని స్థానిక కూరగాయల మార్కెట్లో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం లో సోమవారం స్వామివారికి శాకంబరి అలంకారం చేయటం జరిగింది. శ్రీ సీతారామాంజనేయ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం మరియు భక్తుల సహాయా, సహకారంతో అలంకారాలు ఏర్పాటు చేయడం జరిగింది. స్వామి వారి కరుణ,కటాక్షాలు ప్రజల అందరిమీద ఉండాలని మరియు వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురవాలని, పాడి,పంటలు సమృద్ధిగా ఉండాలని మరియు ప్రజలు సుఖ,సంతోషాలతో జీవించాలని శ్రీ సీతారామంజనేయ స్వామి వారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఏవో. నరసింహమూర్తి, చైర్మన్ మహంకాళి వెంకన్న, బిజెపి సభ్యులు తొర్లికొండ సీతారామయ్య, మరియు భక్తులు పాల్గొన్నారు. తదుపరి అర్చక స్వామి దీవి శశికృష్ణమా చారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



పెడన ఆగస్టు 3 ( మనం న్యూస్ ) ః కృత్తివెన్ను మండలం చిన్న పాండ్రక గ్రామంలో రైతులకు మరింత మెరుగైన సేవలు, సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సంబంధిత సలహాలు, ప్రభుత్వ పథకాల సమాచారం వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉండేలా రైతు సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను, శాస్త్రీయ పద్ధతులను అందిపుచ్చుకుని సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. అన్నదాతకు అండగా.. వ్యవసాయ రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ.. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో టీడీపీ మరియు జనసేన అదేవిధంగా బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం..



**కేదారేశ్వరపేట రైతు బజార్లో ప్రత్యేక కౌంటర్ ప్రారంభం**

విజయవాడ, పశ్చిమ ఆగస్టు 3 (మనం న్యూస్): కేదారేశ్వరపేట రైతు బజార్లో తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం విక్రయాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. అనంతరం కౌంటర్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించి వినియోగదారులకు బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన బీపీటీ స్టీమ్ బియ్యాన్ని కిలో రూ.52కు, బీపీటీ పచ్చి బియ్యాన్ని కిలో రూ.50కే అందుబాటులో ఉంచిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 150 రైతు బజార్లు, 500 రైస్ మిల్లు అవుట్లెట్లలో ఈ విక్రయాలు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ ఆర్ఐ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమలో ఘనంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలు



విజయవాడ, పశ్చిమ ఆగస్టు 3 (మనం న్యూస్): విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలను సోమవారం పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. భవానీపురంలో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ముదిరాజ్ శివాజీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఎంపీ కేశినేని శివనాథ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, ప్రధాన కార్యదర్శి పచ్చవ మల్లికార్జునరావు, టీడీపీ నేతలు అందే మేరీ, స్రవంతి, గజపతి, సతీష్, అనుదీప్, సీత చంద్రశేఖర్, జస్వంత్, బిందు, మల్లేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా కోమలావిలాస్ సెంటర్లో టీడీపీ నాయకులు మరుపిళ్ల యల్లాజీ, పిళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పీడీఆర్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక మహిళలకు 300 చీరలు, విద్యార్థులకు 200 నోట్బుక్స్ పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొనిజేటి రమేష్, దాడి మురళీకృష్ణ, పట్నాల హరిబాబు, బంకా నాగమణి తదితరులు పాల్గొని ఎంపీ కేశినేని శివనాథ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్టీఆర్ భవన్లో ఘనంగా ఎంపీ కేశినేని శివనాథ్ జన్మదిన వేడుకలు



విజయవాడ, తూర్పు ఆగస్టు 3( మనం న్యూస్): విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలు సోమవారం విజయవాడలోని ఎన్టీఆర్ భవన్లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుతూ ఆయన ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజల కోసం రాజకీయాలను సాధనంగా ఉపయోగించే నాయకుడు చిన్ని అని కొనియాడారు. ప్రచారం కంటే అభివృద్ధికే ప్రాధాన్యం ఇస్తూ, మాటలతో కాకుండా పనులతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న ప్రజాప్రతినిధిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.కార్యకర్తలే తన బలమని భావించే నాయకుడిగా ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిలా ఆదరిస్తారని, ప్రజల సమస్యలను తన బాధ్యతగా స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తుంటారని తెలిపారు. విజయవాడ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ, నగరానికి కొత్త ప్రాజెక్టులు తీసుకురావడంలో చొరవ చూపుతున్నారని వివరించారు.పార్లమెంట్లో విజయవాడ సమస్యలను బలంగా ప్రస్తావిస్తూ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రజాప్రతినిధిగా చిన్ని ప్రత్యేక గుర్తింపు పొందారని నాయకులు పేర్కొన్నారు. ప్రజల మధ్య ఆప్యాయతను పంచే నాయకుడిగా, కార్యకర్తలకు ధైర్యాన్ని నింపే వ్యక్తిగా ఆయన నిలిచారని కొనియాడారు. చివరగా, ప్రజల ప్రేమాభిమానాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి విజయవాడ అభివృద్ధికి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ఆవిష్కరణ



**బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో 10 కోట్ల మందితో వ్యసన విముక్తి ప్రతిజ్ఞకు శ్రీకారం**

విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3 (మనం న్యూస్): వికసిత్ భారత్ లక్ష్య సాధనతో పాటు దేశ యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడే ఉద్దేశంతో నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ను సోమవారం ఎన్డీయే కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, గాయత్రి పరివార్ శాఖ ప్రతినిధులు, బ్రహ్మకుమారీస్ సంస్థ సభ్యులతో కలిసి పోస్టర్ను విడుదల చేశారు.ఈ సందర్భంగా బ్రహ్మకుమారి సింధూలత మాట్లాడుతూ యువతలో మాదకద్రవ్యాల వ్యసనాన్ని నిర్మూలించేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించేందుకు నషా ముక్త్ భారత్ అభియాన్ సమగ్ర ప్రజా ఉద్యమంగా కొనసాగుతోందన్నారు. ఆగస్టు 6 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో 10 కోట్ల మందితో వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించే మహా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో చేపట్టిన ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, వ్యసనాలకు దూరంగా ఉండే ఆరోగ్యవంతమైన, విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక యువత, సుజనా మిత్రా కోఆర్డినేటర్లతో కలిసి వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బీకే వసుంధర, బీకే మాలకొండయ్య, బీకే రాజా, గాయత్రి పరివార్ వన్టౌన్ శాఖ ప్రతినిధి బాయన హేరంబ కుమార్, జోగి రాజ్ పురోహిత్, మాజీ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్, దుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు సభ్యుడు అవ్వారు శ్రీనివాసరావు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బలివాడ పట్నాయక్, జనసేన నాయకుడు బొల్లేపల్లి కోటేశ్వరరావు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# 300 పడకల టెర్షియరీ కేర్ ఆసుపత్రిగా ఈఎస్ఐ అప్గ్రేడ్ చేయాలి

**లోక్సభలో ఎంపీ చిన్ని విజ్ఞప్తి**



విజయవాడ తూర్పు ఆగస్టు 3 (మనం న్యూస్): విజయవాడ గుణదలలోని ఈఎస్ఐ ఆసుపత్రిని 300 పడకల టెర్షియరీ కేర్ ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయడంతో పాటు అదే ప్రాంగణంలో ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం లోక్సభలో నియమం-377 కింద ప్రత్యేక అంశంగా ఈ ప్రతిపాదనను ప్రస్తావించారు. 1968లో ప్రారంభమైన గుణదల ఈఎస్ఐ ఆసుపత్రి ప్రస్తుతం 110 పడకలతో సేవలందిస్తోందని, మధ్య ఆంధ్రప్రదేశ్లోని ఎనిమిది జిల్లాలకు చెందిన 2.88 లక్షల మంది బీమాదారులు, సుమారు 10 లక్షల మంది కుటుంబ సభ్యులు ఈ ఆసుపత్రిపై ఆధారపడుతున్నారని ఎంపీ వివరించారు. ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 25 ఎకరాల ఖాళీ స్థలం అందుబాటులో ఉన్నందున అదనపు భూసేకరణ అవసరం లేకుండానే విస్తరణ చేపట్టవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని 300 పడకల ఆధునిక టెర్షియరీ కేర్ ఆసుపత్రితో పాటు ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఈఎస్ఐసీని కోరారు.ఈ ప్రతిపాదన అమలైతే దాదాపు 13 లక్షల మంది ఈఎస్ఐ లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని ఎంపీ తెలిపారు. పారిశ్రామిక కార్మికుల సంక్షేమం, మెరుగైన వైద్య సేవలు, వైద్య విద్యాభివృద్ధి లక్ష్యాలతో చేసిన ఈ ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి



**పర్యావరణహిత గుడ్డ సంచులు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

మచిలీపట్నం: ఆగస్టు 03,(మనం న్యూస్): ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో పర్యావరణహిత గుడ్డ సంచులు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి ఆవిష్కరించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖాది గ్రామీణ పరిశ్రమల మండలి ఆధ్వర్యంలో, ఖాది గ్రామ ఉద్యోగ మహా విద్యాలయం ద్వారా శిక్షణ పొందిన మహిళల చేత ఈ గుడ్డ సంచులు తయారు చేయడం అభినందనీయమన్నారు. మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. 'స్వచ్ఛ కృష్ణ' కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి గుడ్డ సంచుల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్లాస్టిక్ కవర్లు భూమి, నీరు, గాలి కాలుష్యానికి కారణమవడమే కాకుండా పశువులు, ఇతర జీవజాలానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. పర్యావరణహిత గుడ్డ సంచులు మన్నికైనవి, పునర్వినియోగానికి అనుకూలమైనవి కావడంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని కలెక్టర్ తెలిపారు. షాపింగ్కు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులను ఉపయోగించే అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లకు బదులుగా 'అమృత కృష్ణ' గ్లాస్ వాటర్ బాటిల్స్ వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని భావితరాలకు అందించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె శ్రీధర్ రెడ్డి, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి పి నీలకంఠేశ్వరరెడ్డి, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, లీడ్ బ్యాంకు మేనేజర్ రవీంద్రారెడ్డి, డీఎస్ఓ జి శ్రీనివాసరావు, ఖాది గ్రామీణ పరిశ్రమల మండలి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి



▸▸ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని వైసీపీ డిమాండ్

**విజయవాడ, తూర్పు ఆగస్టు 3 (మనం న్యూస్):** డీఎస్సీ-2025లో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్సార్సీపీ నేతలు డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్ అధ్యక్షతన సోమవారం ఎం-కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన టౌన్హాల్ సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు.ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ డీఎస్సీ అక్రమాలు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, నిరుద్యోగ భృతి హామీ అమలుపై వైఎస్సార్సీపీ గత కొన్ని నెలలుగా ఉద్యమం చేస్తోందన్నారు. డీఎస్సీ వ్యవహారంపై కమిటీ వేసి సీబీఐతో విచారణ జరిపించాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ డీఎస్సీలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని, సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ డీఎస్సీ నియామకాలు, ఫీజు రీయింబర్మెంట్ అంశాల్లో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని అన్నారు.రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర మాట్లాడుతూ డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, చంద్రశేఖర్రెడ్డి, అంజిరెడ్డి, కొరివి చైతన్య, కోమల్ సాయి, డీఎస్సీ అభ్యర్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 38వ డివిజన్లో 'ఇంటింటికి తెలుగుదేశం'



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3 (మనం న్యూస్)ః** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం సోమవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 38వ డివిజన్లో జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్దా వెంకన్న సూచనల మేరకు 38వ డివిజన్ అధ్యక్షుడు సురభి బాలు ఆధ్వర్యంలో మల్లికార్జునపేటలోని 168వ బూత్ పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్రావు పాల్గొని, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రజల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి నందం భవానీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి ఈశ్వర్రావు, యూనిట్ ఇన్చార్జి మారోజు మోహన్, సుధాకర్ ప్రియతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కేశినేని చిన్ని జన్మదిన వేడుకలు




**విజయవాడ, పశ్చిమ ఆగస్టు 3 (మనం న్యూస్)ః** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలను టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బుద్దా వెంకన్న, కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని నాయకత్వంలో ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిన అభివృద్ధి, సంక్షేమ బాటలో ఎంపీ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులు పూర్తయ్యేలా కృషి చేశారని, ప్రజలకు అంకితభావంతో పనిచేస్తున్న ఆయన మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ బుద్దా వెంకన్న పదవులతో సంబంధం లేకుండా పార్టీ కోసం నిరంతరం పనిచేసే నాయకుడని కొనియాడారు. ఆయన కార్యాలయంలో ఎంపీ జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని అందరినీ కలుపుకొని ముందుకు సాగే నిగర్వి నాయకుడని, ఎంపీ అనే హోదా కనిపించకుండా కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నారని, ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి కృషి చేస్తున్నారని చెప్పారు.గత రెండేళ్లలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని, బుద్దా వెంకన్న-ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని సమన్వయంతో పశ్చిమ నియోజకవర్గంతో పాటు పార్లమెంట్ పరిధిలో టీడీపీ మరోసారి విజయకేతనం ఎగురవేస్తుందని చలసాని ఆంజనేయులు విశ్వాసం వ్యక్తం చేశారు

# జెన్-జీ యువతను తప్పుదారి పట్టించడం వైసీపీ వల్ల కాదు

▸▸ ఉద్యోగాలు అభివృద్ధిపై యువతకు పూర్తి అవగాహన ఉంది టీడీపీ: గద్దె అనురాధ




**విజయవాడ, తూర్పు ఆగస్టు 3 (మనం న్యూస్):** జెన్-జీ యువత చాలా అవగాహనతో ఉందని, ఉద్యోగాలు ఎవరు కల్పించారో, ఎవరు హామీలు నెరవేర్చలేదో వారికి స్పష్టంగా తెలుసని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. సోమవారం విజయవాడ ఆటోనగర్లోని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.కూటమి ప్రభుత్వం రెండేళ్లుగా అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాలేదని, ప్రస్తుతం జాతీయ స్థాయి పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని పేర్కొన్నారు. మెగా డీఎస్సీపై ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేసి ఉద్యోగాల భర్తీ చేపట్టిందని చెప్పారు.ఫీజు రీయింబర్స్మెంట్ అంశంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. గూగుల్, టీసీఎస్, సెమీకండక్టర్, రిలయన్స్, హీరో, ఎల్జీ వంటి సంస్థల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పోలవరం, అమరావతి అభివృద్ధి విషయంలోనూ వాస్తవాలు ప్రజలకు తెలుసని అన్నారు. వైసీపీకి గంజాయి, కల్తీ మద్యం బ్యాచ్లు తప్ప జెన్-జీ యువత మద్దతు లేదని విమర్శించారు. నేటి యువతను తప్పుడు ప్రచారంతో ప్రభావితం చేయడం సాధ్యం కాదని అన్నారు.ఈ సమావేశంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, కార్పొరేషన్ చైర్మన్లు పేరేపి ఈశ్వర్, ఎరుబోతు రమణారావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి ఉదయశ్రీ, రాష్ట్ర కార్యదర్శి శిరీష గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు సమయంలో పూర్తి చేసిన బూత్ కన్వీనర్కు రూ.5 వేల నగదు బహుమతి



**విజయవాడ, తూర్పు ఆగస్టు 3 (మనం న్యూస్)ః** తెలుగుదేశం పార్టీ చేపట్టిన డోర్-టు-డోర్ కార్యక్రమాన్ని తూర్పు నియోజకవర్గంలో మరింత వేగంగా పూర్తి చేయాలని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ బూత్ కన్వీనర్లకు పిలుపునిచ్చారు. రికార్డు సమయంలో తన పరిధిలోని ఇంటింటి ప్రచారాన్ని పూర్తిచేసిన 6వ డివిజన్ 2వ బూత్ కన్వీనర్ కోండ్రు రాంబాబును సోమవారం తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో శాలువాతో సత్కరించి రూ.5 వేల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ పార్టీ కేంద్ర కార్యాలయం, తూర్పు ఎమ్మెల్యే కార్యాలయం విడుదల చేసిన కరపత్రాలను ప్రజలకు పూర్తిస్థాయిలో పంపిణీ చేసి డోర్-టు-డోర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయడం అభినందనీయమన్నారు. రాంబాబును ఆదర్శంగా తీసుకుని మిగతా బూత్ కన్వీనర్లు కూడా తమ పరిధిలోని ప్రతి ఇంటికి చేరుకుని కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గుమ్మడి గురుప్రసాద్, పడాల వాసు, కిలాని మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# స్థలాల మాఫియాపై చర్యలు తీసుకోవాలి



**విజయవాడ, తూర్పు ఆగస్టు 3 (మనం న్యూస్):** రాష్ట్రంలో ఇసుక, మద్యం, బియ్యం మాఫియాతో పాటు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు పెరిగాయని ఆరోపిస్తూ ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సోమవారం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. మాఫియాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.దేవినేని అవినాష్ మాట్లాడుతూ టీడీపీ నేతలు కార్పొరేషన్ స్థలాలను ఆక్రమించి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఇసుక, మద్యం, బియ్యం మాఫియాలు నిర్భయంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నప్పటికీ అసలు సూత్రధారులపై చర్యలు తీసుకోకుండా వాహనాల డ్రైవర్లపై మాత్రమే కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. మాఫియాల వెనుక ఉన్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.మల్లాది విష్ణు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, బియ్యం అక్రమ రవాణా, ఇసుక అక్రమ తవ్వకాలపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదన్నారు. విజయవాడ నుంచి కాకినాడకు బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి విక్రయిస్తున్న వారిపై రిజిస్ట్రేషన్, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జేఎన్ఎన్యూఆర్ఎం ఇళ్ల కేటాయింపుల్లోనూ అక్రమాలు జరిగాయని, కొందరు ఇళ్లను విక్రయిస్తున్నారని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి అధికారులకు 15 రోజుల గడువు ఇస్తున్నామని, స్పందించకపోతే కలెక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. బియ్యం, ఇసుక, స్థలాల మాఫియాలను అరికట్టే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో డబుల్ ఓట్లు ఉన్న ప్రాంతాల్లో సమగ్ర విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని కూడా వారు కలెక్టర్ను కోరారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: గద్దె క్రాంతి



**విజయవాడ తూర్పు, ఆగస్టు 3( మనం న్యూస్)ః** ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని టీడీపీ యువనేత గద్దె క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం అశోక్నగర్లోని తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇద్దరికి వైద్య చికిత్సల కోసం తన సొంత నిధుల నుంచి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు.7వ డివిజన్కు చెందిన మేకల మధుకు రూ.10 వేలు, 16వ డివిజన్కు చెందిన వేముల రవికి రూ.5 వేలు చొప్పున అందించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిలిచిపోయిన సంక్షేమ కార్యక్రమాలను పునరుద్ధరించడంతో పాటు మహిళలు, రైతులు, యువత, వృద్ధుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టుకుంటూనే ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా పారదర్శక పాలన అందిస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు మరింత మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రత్నం రమేష్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ మైలమూరి పీరుబాబు, పటమట సతీష్ చంద్ర, పెనుగొండ శ్రీనివాస్, రాజనాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 95 ఫిర్యాదులు

▶▶ బాధితులతో నేరుగా మాట్లాడిన డీసీపీ ఉదయారాణి



విజయవాడ, తూర్పు ఆగస్టు 3: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' లో మొత్తం 95 ఫిర్యాదులు అందాయి. పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డీసీపీ ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.అందిన ఫిర్యాదుల్లో భూ, ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలపై 40, భార్యాభర్తలు, కుటుంబ కలహాలపై 8, వివిధ మోసాలపై 10, మహిళలపై నేరాలపై 10, కొట్లాటలపై 6, దొంగతనాలపై 2, ఇతర అంశాలపై 19 ఫిర్యాదులు నమోదయ్యాయి.ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల వినతులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## రూ.52కే బీపీటీ స్టీమ్ రైస్ పాయకాపురం రైతు బజార్లో ప్రత్యేక విక్రయ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 3 (మనం న్యూస్)ః ప్రజలకు నాణ్యమైన బీపీటీ స్టీమ్ రైస్ను కిలో రూ.52కే అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సోమవారం 62వ డివిజన్ పాయకాపురం రైతు బజార్లో ఏర్పాటు చేసిన బీపీటీ స్టీమ్ రైస్ విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బహిరంగ మార్కెట్లో కిలో రూ.64-65 వరకు ఉన్న బీపీటీ స్టీమ్ రైస్ను ప్రభుత్వం కేవలం రూ.52కే అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఒక్కో కుటుంబానికి 10 కిలోల వరకు ఈ ధరకు బియ్యం కొనుగోలు చేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్లు, రైస్మిల్ అవుట్లెట్ల ద్వారా విక్రయాలు ప్రారంభించామని, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని రైతు బజార్లలోనూ ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు వల్ల సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందని చెప్పారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఆహార ధాన్యాలను తక్కువ ధరలకు అందించేందుకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు పోలీసు భద్రతపై సమీక్ష



▶▶ ఇంద్రకీలాద్రిపై ఏర్పాట్లను పరిశీలించిన సీపీ రాజశేఖరబాబు

విజయవాడ, పశ్చిమ ఆగస్టు 3 (మనం న్యూస్): దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఆదేశించారు. సోమవారం ఆయన దేవస్థాన ఈవో వి.కె. శీనా నాయక్, పోలీసు, దేవస్థాన అధికారులతో కలిసి ఆలయం, పరిసర ప్రాంతాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పార్కింగ్, హోల్డింగ్ ఏరియాలు, బ్యారికేడింగ్, రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసరాలు, స్నాన ఘాట్లు, క్యూ లైన్లు, ప్రసాదం కౌంటర్ల వద్ద చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పరిశీలనలో దేవస్థాన ఈవో వి.కె. శీనా నాయక్, పశ్చిమ డీసీపీ జి. రామకృష్ణ, పశ్చిమ ఏసీపీ దుర్గారావు, ఇన్స్పెక్టర్లు గుణరాం, ఉమా మహేశ్వరరావు, దేవస్థాన అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటల రక్షణకై జీవానా స్మార్ట్ను విడుదల చేసిన బాయర్




గుంటూరు, ఆగస్టు, 03,(మనం న్యూస్)ః డౌనీ మిల్డ్యూ, లేట్ బ్లైట్ వంటి వినాశకరమైన వ్యాధుల నుంచి అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలను రక్షించేందుకు రూపొందించిన తన సరికొత్త శిలీంద్రనాశక ఆవిష్కరణ జీవానా స్మార్ట్ ను విడుదల చేస్తున్నట్లు బాయర్ ఈరోజు ప్రకటించింది. ఈ సందర్భంగా బాయర్ క్రాప్ సైన్స్ డివిజన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఇండియా మోహన్ బాబు మాట్లాడుతూఎఫ్ఆర్ఏసీ గ్రూప్ 49కు చెందిన కొత్త క్రియాశీల పదార్థం ఆధారంగా పనిచేసే జీవానా స్మార్ట్, ద్రాక్ష, తీగజాతి జాతి పంటలు, బంగాళాదుంప మరియు టమాటా పంటల్లో అత్యుత్తమ వ్యాధి నియంత్రణను అందిస్తుందన్నారు. తద్వారా రైతులు పంట నాణ్యతను కాపాడుకోవడానికి, ఉత్పాదకతను పెంచుకోవడానికి మరియు తమ రాబడిని గరిష్ఠం చేసుకోవడానికి ఇది సహాయపడు తుందన్నారు. డౌనీ మిల్డ్యూ మరియు లేట్ బ్లైట్ ఉద్యాన పంటలను ప్రభావితం చేసే అత్యంత వినాశకరమైన వ్యాధుల్లో ముఖ్యమైనవి అని, రైతుల మొత్తం పంట సంరక్షణ వ్యయంలో దాదాపు సగం వరకు ఈ వ్యాధుల నియంత్రణకే ఖర్చవుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, సుదీర్ఘకాలం పాటు కొనసాగే అధిక తేమ కారణంగా వ్యాధుల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, సుస్థిర వ్యవసాయ పద్ధతులకు మద్దతు అందించడంతో పాటు నమ్మకమైన, దీర్ఘకాలిక రక్షణను కల్పించే వినూత్న పరిష్కారాలు రైతులకు అవసరమవు తున్నాయి అని బాయర్ దీన్ని తీసుకువచ్చిం దన్నారు. ఊమైసీట్స్ వల్ల కలిగే వ్యాధులపై శ్రేణిలో అత్యుత్తమ పనితీరును అందించే ఆధునిక కార్యాచరణ విధానంతో జీవానా స్మార్ట్ ఈ సవాలుకు పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు. వర్షపు పరిస్థితుల్లో కూడా సాధారణంగా 7 నుంచి 14 రోజుల వరకు రక్షణను అందిస్తూ ఇది అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందని, వర్షం తర్వాత కూడా ప్రభావాన్ని నిలుపుకునే దీని ప్రత్యేక గుణం, ఇప్పటికే ఉన్న ఆకులతో పాటు కొత్తగా ఏర్పడే ఆకుల పెరుగుదలనూ రక్షించే సామర్థ్యం రైతులు పంట జీవిత చక్రం అంతటా వ్యాధుల తీవ్రతను మరింత సమర్థంగా నిర్వహించేందుకు సహాయపడతాయని చెప్పారు.

## ఎంపీ కేశినేని చిన్ని జన్మదిన వేడుకలు



విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 3 (మనం న్యూస్)ః విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలను సోమవారం సింగ్నగర్లోని సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలతో మమేకమై విజయవాడ పార్లమెంట్ అభివృద్ధికి ఎంపీ కేశినేని శివనాథ్ విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బొండా ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని శివనాథ్ కలిసి జన్మదిన కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,64 కే రవికుమార్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలి

▶▶ నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేయాలి

▶▶ జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



మచిలీపట్నం: ఆగస్టు 03,(మనం న్యూస్): నీటి లభ్యతపై అనిశ్చిత పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని, ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్ నుంచి రైతులను ఉద్దేశించి వీడియో సందేశం విడుదల చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది సూపర్ ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదైందని, కాలువల ద్వారా నీటి సరఫరా కూడా పరిమితంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట దిగుబడి తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది పంట బీమా అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు పంట బీమా చేయించుకోవడం ద్వారా నష్టాల నుంచి ఆర్థిక రక్షణ పొందవచ్చని చెప్పారు.పంట రుణాలు తీసుకునే రైతులకు సంబంధిత బ్యాంకుల ద్వారా, ఇతర రైతులు గ్రామ, వార్డు సచివాలయాలు లేదా సహకార సం ఘాల ద్వారా పంట బీమా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని, తద్వారా ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను ఎదుర్కొనే భరోసా పొందాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఇండియా స్కిల్స్ పోటీలకు సిద్ధం కండి..!



▶▶ ఇండియా స్కిల్స్ పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలి

▶▶ 63 నైపుణ్యాల విభాగాల్లో ప్రతిభ చాటుకునే సువర్ణావకాశం

▶▶ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఆగస్టు,03,(మనం ప్రతినిధి)ః దేశవ్యాప్తంగా యువతలో నైపుణ్యాలను వెలికితీసి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేందుకు ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ ఒక గొప్ప వేదికగా నిలుస్తోందని.. ఈ పోటీల్లో యువత పెద్దసంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ (2026-27) పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో తప్పనిసరిగా పాల్గొని తమ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో మొత్తం 63 విభిన్న నైపుణ్య విభాగాల్లో విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు https://www.skillindiadigital.gov.in/home ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. నైపుణ్యాలే ఉపాధికి, స్వయం ఉపాధికి, ప్రపంచ స్థాయి అవకాశాలకు పునాదిగా నిలుస్తాయని పేర్కొన్న కలెక్టర్, యువత తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఈ పోటీలు అత్యుత్తమ అవకాశమన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు తమ విద్యార్థులకు ఈ సమాచారాన్ని విస్తృతంగా తెలియజేసి, ఎక్కువ సంఖ్యలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, డా. కొల్లేటి రమేష్, డా. జె.సుమన్ పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటల రక్షణకై జీవానా స్మార్ట్‌ను విడుదల చేసిన బాయర్




**గుంటూరు, ఆగస్టు, 03,(మనం న్యూస్)**: డౌనీ మిల్ద్యూ, లేట్ బ్లైట్ వంటి వినాశకరమైన వ్యాధుల నుంచి అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలను రక్షించేందుకు రూపొందించిన తన సరికొత్త శిలీంద్రనాశక ఆవిష్కరణ జీవానా స్మార్ట్ ను విడుదల చేస్తున్నట్లు బాయర్ ఈరోజు ప్రకటించింది. ఈ సందర్భంగా బాయర్ క్రాప్ సైన్స్ డివిజన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఇండియా మోహన్ బాబు మాట్లాడుతూఎఫ్ఆర్ఏసీ గ్రూప్ 49కు చెందిన కొత్త క్రియాశీల పదార్థం ఆధారంగా పనిచేసే జీవానా స్మార్ట్, ద్రాక్ష, తీగజాతి జాతి పంటలు, బంగాళాదుంప మరియు టమాటా పంటల్లో అత్యుత్తమ వ్యాధి నియంత్రణను అందిస్తుందన్నారు. తద్వారా రైతులు పంట నాణ్యతను కాపాడుకోవడానికి, ఉత్పాదకతను పెంచుకోవడానికి మరియు తమ రాబడిని గరిష్ఠం చేసుకోవడానికి ఇది సహాయపడు తుందన్నారు. డౌనీ మిల్ద్యూ మరియు లేట్ బ్లైట్ ఉద్యాన పంటలను ప్రభావితం చేసే అత్యంత వినాశకరమైన వ్యాధుల్లో ముఖ్యమైనవి అని, రైతుల మొత్తం పంట సంరక్షణ వ్యయంలో దాదాపు సగం వరకు ఈ వ్యాధుల నియంత్రణకే ఖర్చవుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, సుదీర్ఘకాలం పాటు కొనసాగే అధిక తేమ కారణంగా వ్యాధుల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, సుస్థిర వ్యవసాయ పద్ధతులకు మద్దతు అందించడంతో పాటు నమ్మకమైన, దీర్ఘకాలిక రక్షణను కల్పించే వినూత్న పరిష్కారాలు రైతులకు అవసరమవు తున్నాయి అని బాయర్ దీన్ని తీసుకువచ్చిం దన్నారు. ఊమైసీట్స్ వల్ల కలిగే వ్యాధులపై శ్రేణిలో అత్యుత్తమ పనితీరును అందించే ఆధునిక కార్యాచరణ విధానంతో జీవానా స్మార్ట్ ఈ సవాలుకు పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు. వర్షపు పరిస్థితుల్లో కూడా సాధారణంగా 7 నుంచి 14 రోజుల వరకు రక్షణను అందిస్తూ ఇది అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందని, వర్షం తర్వాత కూడా ప్రభావాన్ని నిలుపుకునే దీని ప్రత్యేక గుణం, ఇప్పటికే ఉన్న ఆకులతో పాటు కొత్తగా ఏర్పడే ఆకుల పెరుగుదలనూ రక్షించే సామర్థ్యం రైతులు పంట జీవిత చక్రం అంతటా వ్యాధుల తీవ్రతను మరింత సమర్థంగా నిర్వహించేందుకు సహాయపడతాయని చెప్పారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- **పీజీఆర్ఎస్‌లో 189 వినతుల స్వీకరణ**
- **పెండింగ్ అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి**
- **ప్రతి అర్జీదారుతో మాట్లాడిన తర్వాతే నివేదికలు ఇవ్వాలి**
- **భూ, సర్వే సమస్యలు, ఎరువుల పంపిణీ, ఫార్మ్ పాండ్స్ పనులపై జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఆదేశాలు**

(విజయవాడ,మనం బ్యూరో): ప్రజల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ పేర్కొన్నారు. విజయవాడ కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 189 వినతులు నమోదు కాగా, అందులో అత్యధికంగా 78 వినతులు రెవెన్యూ శాఖకు సంబంధించినవని తెలిపారు. ప్రజల నుండి అందిన ప్రతి వినతిని నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న అర్జీలను ప్రత్యేక ప్రాధాన్యతతో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యలపై స్పందన వేగవంతమైతేనే ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందని అన్నారు. జిల్లాలో భూ వివాదాలు, సర్వే సమస్యలు, రెవెన్యూ అంశాలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నందున సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ పోర్టల్ను నిరంతరం పరిశీలిస్తూ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ 1100 టోల్ ఫ్రీ సేవ ద్వారా అందుతున్న ఫిర్యాదులను అత్యంత బాధ్యతతో పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి అర్జీదారుతో నేరుగా మాట్లాడిన అనంతరమే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల్లో 1100 సేవలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తును కూడా నిర్లక్ష్యం చేయరాదన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను సక్రమంగా పరిష్కరించకపోవడం వల్ల ఒకే సమస్యపై పలుమార్లు అర్జీలు వస్తున్నాయని పేర్కొంటూ, నాణ్యమైన పరిష్కారాలపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. గత నవంబర్, డిసెంబర్ నెలల నుంచి పెండింగ్లో ఉన్న భూ సర్వేలను వాతావరణం అనుకూలించిన వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజల నుంచి అధిక సంఖ్యలో అర్జీలు కలెక్టరేట్కు రావడం స్థానిక స్థాయిలో ఫిర్యాదుల పరిష్కారం సరిగా జరగడం లేదనే విషయాన్ని సూచిస్తోందన్నారు. వర్షాకాలంలో ఎరువుల డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో అన్ని ఎరువుల దుకాణాలు, సహకార సంఘాలు ఉదయం 6.00 గంటలకే ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కువ మంది రైతులు వచ్చే కేంద్రాల వద్ద టెంట్లు ఏర్పాటు చేసి నీడతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రతి ఎరువుల దుకాణం, సొసైటీ వద్ద ధరల పట్టికతో పాటు కలెక్టరేట్ ఫోన్ నంబర్ను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. డివిజనల్ రెవెన్యూ అధికారులు, తహశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు ప్రతిరోజూ ఎరువుల విక్రయాలను పర్యవేక్షిస్తూ అక్రమాలు, డైవర్షన్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే నెల రోజుల పాటు ఆర్డీవోలు, ఎంపీడీవోలు ఈ పనులను ప్రతిరోజూ పర్యవేక్షించి వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. ఆత్కూరు గ్రామానికి చెందిన కౌలు రైతులు సాగుదారు హక్కు పత్రాలు (సిసిఆర్సీ కార్డులు) అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రీ-సర్వే ప్రక్రియకు సీసీఆర్సీ కార్డుల పంపిణీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సంబంధిత రైతులకు ఈరోజే సీసీఆర్సీ కార్డులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, రీ-సర్వే ప్రక్రియ వేరుగా కొనసాగుతుందని, సాగుదారు హక్కు కార్డుల మంజూరులో ఎలాంటి ఆలస్యం ఉండదని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహ, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి. జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దివి ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో వికుర్తి శ్రీనివాసరావుకు ఘన సత్కారం




మనం న్యూస్ కోడూరు ఆగస్ట్ 3: అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నియమితులైన వికుర్తి శ్రీనివాసరావును సోమవారం ఆయన కార్యాలయంలో దివి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులుకోడూరుకు ఫోటో గ్రాఫర్స్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు సాయి ప్రియ స్టూడియో అధినేత కాలారీ వెంకటేశ్వరరావు వికుర్తి శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. వికృతి నాయకత్వంలో అవనిగడ్డ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వికుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, దివి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కు తను ఎప్పుడు అండగా ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అలేఖ్య స్టూడియో కోట వెంకట సుబ్బారావు సాయి కృష్ణ స్టూడియో అద్దంకి కృష్ణ కేకే స్టూడియో తోట మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశానికి విశేష స్పందన



- **గత రెండేళ్ల అభివృద్ధే మా బలం**
- **ఎమ్మెల్యే బొండాఉమా**

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 3 (మనం న్యూస్)**: ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోందని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం 28వ డివిజన్ భానునగర్ సిగ్నల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24 నెలల్లో సెంట్రల్ నియోజకవర్గంలో రూ.550 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు పెన్షన్ల పెంపు, 'తల్లికి వందనం', 'శ్రీ శక్తి', ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని, ప్రజల సంతృప్తే తమ విజయానికి కొలమానమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వీరమాచినేని లలిత కిషోర్, క్లస్టర్ ఇన్చార్జి ఘంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షుడు శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారికి రూ.17 లక్షల విలువైన లక్ష్మీ కాసుల హారం విరాళం



**విజయవాడ ఇంద్రకీలాద్రి, ఆగస్టు 3 (మనం న్యూస్)**: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానానికి విజయవాడ లబ్బీపేటకు చెందిన దొండేటి ఐశ్వర్య జ్యోతి, వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో రూ.17 లక్షల విలువైన లక్ష్మీ కాసుల హారాన్ని విరాళంగా సమర్పించారు. 108 గ్రాముల బరువున్న ఈ లక్ష్మీ కాసుల హారాన్ని ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషోర్ కుమార్కు అందజేశారు. భక్తి భావంతో సమర్పించిన ఈ విలువైన కానుకను దేవస్థానం అధికారులు స్వీకరించి, దేవస్థాన రికార్డుల్లో నమోదు చేశారు.ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులు కనక దుర్గమ్మ అనుగ్రహంతో తమ కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఆలయ అధికారులు దాతలకు అమ్మవారి దర్శనం కల్పించి వేద ఆశీర్వచనం అమ్మవారి చిత్రపటం ప్రసాదాలు శేషశాస్త్రంఅందజేసి అభినందనలు తెలిపారు.

# 15వరకు పంట బీమా గడువు పొడిగింపు



**గుంటూరు, ఆగస్టు 3 :( మనం న్యూస్ ప్రతినిధి):** పంటల బీమా గడువు ఆగస్టు 15వ తేదీ వరకుపొడిగింపు జరిగిందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. శత శాతం రైతులు పంట బీమా చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 15, 20 రోజుల పాటు తహసీల్దార్, వ్యవసాయ అధికారులు, ఎ.పి.ఎం క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంటలకు సరిపడా సాగునీరు అందుబాటులో ఉండే అవకాశం లేనట్లు జలవనరులు శాఖ తెలియజేసిందని, తదనుగుణంగా రైతులకు ప్రత్యామ్నాయ పంటలకు వెళ్లాలని అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం ఉన్నందున ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించాలన్నారు. మండలాల వారీగా పంట విస్తీర్ణం వివరాలు సమర్పించాలని ఆదేశించారు. కౌలు రైతులకు సి.సి.ఆర్ కార్డులు జారీ చేయాలని చెప్పారు.గ్రీన్ గుంటూరులో భాగంగా జిల్లాలో గల మున్సిపల్ కమిషనర్ లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పెద్ద ఎత్తున మొక్కలు నాటి ఆయా ప్రదేశాలను, రహదారికి ఇరువైపుల ఆహ్లాదకరంగా తయారు చేయాలని ఆదేశించారు.ప్రతీ మొక్కను జియో టాగింగ్ చేయాలన్నారు. విబి జి రామ్ జి క్రింద వేతనదారులు ఎక్కువ సంఖ్యలో భాగస్వామ్యం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న 22(ఎ) కేసులను ఆగస్టు 15 నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. గృహ పట్టాల రెగ్యులరైజేషన్ పై దృష్టి సారించాలని సూచించారు.మున్సిపాలిటీలలో పారిశుధ్యం ముఖ్యంగా కాలువల పరిశుభ్రత, అన్నా కాంటీన్ ల నిర్వహణ, విద్యుత్ దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాలు ముఖ్యంగా ఎస్.సి వసతి గృహాలు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. తాగు నీరుపై గ్రామీణ నీటి సరఫరా విభాగం మరిన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తల్లికి వందనం పథకం కింద వచ్చిన దరఖాస్తులు తక్షణం పరిష్కారానికి పంపించాలని స్పష్టం చేశారు. బడి బయట పిల్లలు ఉండరాదని అన్నారు. 13వ తేదీన సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభోత్సం జరిగే అవకాశం ఉందని చెప్పారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకర ఫర్నిచర్స్ షో రూమ్ తూర్పు ఎమ్మెల్యే చేతుల మీదగా గొప్ప ప్రారంభోత్సవం

**గుంటూరు ఆగస్టు 3 (మనం న్యూస్ ప్రతినిధి):** శ్రీకర ఫర్నిచర్స్ సోమవారం మంగళగిరి రోడ్డు భద్రకాళి అమ్మవారి గుడి దగ్గర ఉదయం 10 గంటలకు జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ ముఖ్య అతిథులుగా గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ మరియు స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఆళ్ళహరి శ్రీనివాసరావు, గ్రూప్ ఆఫ్ రామచంద్ర బ్రదర్స్ చైర్మన్ పుప్పాళ్ళ సుబ్బారావు, సాయి దుర్గ రైస్ మిల్ ఎండి పుప్పాళ్ళ శ్రీనివాసరావు పాల్గొన్నారు శ్రీకర ఫర్నిచర్స్ షోరూం మేనేజింగ్ డైరెక్టర్ రామయ్య మాట్లాడుతూ ఈరోజు జరిగిన శ్రీకర ఫర్నిచర్స్ షో రూమ్ అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవ కార్యక్రమం వేడుకలకు ముఖ్య అతిథులు మరియు నగర ప్రజలకు ధన్యవాదములు తెలుపుకున్నారు మా వద్ద అన్ని రకాల ఫర్నిచర్స్,సోఫా సెట్స్,డబల్ కాట్ మంచాలు, రివాల్వింగ్ చైర్స్, డైనింగ్ సెట్స్ నూతనంగా ఆఫీసు వారికి ఆఫీస్ ఫర్నిచర్, పరుపులు, దివాన్ కట్స్, డ్రెస్సింగ్ టేబుల్స్, బీరువాలు, ప్లాస్టిక్ కుర్చీలు, కంప్యూటర్ టేబుల్స్ నాణ్యమైన క్వాలిటీతో అతి తక్కువ ధరలకు అన్ని రకాల కంపెనీలకు సంబంధించినవి అమ్ముతున్నామని తెలియజేశారు అదేవిధంగా ఈ రోజు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా మా వద్ద కొనుగోలు చేసిన ప్రతి వస్తువుపై 25% డిస్కౌంట్ ఇస్తున్నామని ఈ ఆఫర్ కొన్ని రోజులు మాత్రమే అని తెలియజేశారు కావున గుంటూరు నగర ప్రజలు చుట్టుప్రక్కల గ్రామాల వారు ఒక్కసారి మా షో రూమ్ కు విచ్చేసి మమ్మల్ని ఆశీర్వదించ వలసిందిగా కోరారు.



# ఉద్యానవన పంటల రక్షణకై జీవానా స్మార్ట్‌ను విడుదల చేసిన బాయర్



**కడప, ఆగస్టు, 03,(మనం న్యూస్):** డౌనీ మిల్డ్యూ, లేట్ బ్లైట్ వంటి వినాశకరమైన వ్యాధుల నుంచి అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలను రక్షించేందుకు రూపొందించిన తన సరికొత్త శిలీంద్రనాశక ఆవిష్కరణ జీవానా స్మార్ట్ ను విడుదల చేస్తున్నట్లు బాయర్ ఈరోజు ప్రకటించింది. ఈ సందర్భంగా బాయర్ క్రాప్ సైన్స్ డివిజన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఇండియా మోహన్ బాబు మాట్లాడుతూ ఎఫ్ఆర్ఏసీ గ్రూప్ 49కు చెందిన కొత్త క్రియాశీల పదార్థం ఆధారంగా పనిచేసే జీవానా స్మార్ట్, ద్రాక్ష, తీగజాతి జాతి పంటలు, బంగాళాదుంప మరియు టమాటా పంటల్లో అత్యుత్తమ వ్యాధి నియంత్రణను అందిస్తుందన్నారు. తద్వారా రైతులు పంట నాణ్యతను కాపాడుకోవడానికి, ఉత్పాదకతను పెంచుకోవడానికి మరియు తమ రాబడిని గరిష్ఠం చేసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు. డౌనీ మిల్డ్యూ మరియు లేట్ బ్లైట్ ఉద్యాన పంటలను ప్రభావితం చేసే అత్యంత వినాశకరమైన వ్యాధుల్లో ముఖ్యమైనవి అని, రైతుల మొత్తం పంట సంరక్షణ వ్యయంలో దాదాపు సగం వరకు ఈ వ్యాధుల నియంత్రణకే ఖర్చవుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, సుదీర్ఘకాలం పాటు కొనసాగే అధిక తేమ కారణంగా వ్యాధుల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, సుస్థిర వ్యవసాయ పద్ధతులకు మద్దతు అందించడంతో పాటు నమ్మకమైన, దీర్ఘకాలిక రక్షణను కల్పించే వినూత్న పరిష్కారాలు రైతులకు అవసరమవు తున్నాయి అని బాయర్ దీన్ని తీసుకువచ్చిం దన్నారు. ఊమైసీట్స్ వల్ల కలిగే వ్యాధులపై శ్రేణిలో అత్యుత్తమ పనితీరును అందించే ఆధునిక కార్యాచరణ విధానంతో జీవానా స్మార్ట్ ఈ సవాలుకు పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు. వర్షపు పరిస్థితుల్లో కూడా సాధారణంగా 7 నుంచి 14 రోజుల వరకు రక్షణను అందిస్తూ ఇది అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందని, వర్షం తర్వాత కూడా ప్రభావాన్ని నిలుపుకునే దీని ప్రత్యేక గుణం, ఇప్పటికే ఉన్న ఆకులతో పాటు కొత్తగా ఏర్పడే ఆకుల పెరుగుదలనూ రక్షించే సామర్థ్యం రైతులు పంట జీవిత చక్రం అంతటా వ్యాధుల తీవ్రతను మరింత సమర్థంగా నిర్వహించేందుకు సహాయపడతాయని చెప్పారు.

# నగరంలోని విస్తరణ పనుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యంపై కమిషనర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు



**గుంటూరు నగర పాలక సంస్థ ఆగస్టు 3(మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు నగర పరిధిలోని బృందావన్ గార్డెన్స్ రోడ్ల విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయ కమిషనర్ చాంబర్లో బృందావన్ గార్డెన్స్ రోడ్డు విస్తరణ పనులపై పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, విద్యుత్ శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్తో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. విస్తరణ పనుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యంపై కమిషనర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇకపై నిర్లక్ష్యానికి తావులేకుండా పనులను వేగవంతం చేయడానికి ఆయా విభాగాధిపతులే ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బృందావన్ గార్డెన్స్ రోడ్డు విస్తరణలో భాగంగా ప్రభావితమయ్యే విద్యుత్ స్తంభాల తరలించడంలో విద్యుత్ శాఖతో జిఎంసి అధికారులు సమన్వయం చేసుకోవాల న్నారు. అలాగే పట్టణ ప్రణాళిక అధికారులు ఒక అడ్డ రోడ్డు నుండి మరొక అడ్డ రోడ్డు వరకు ప్రభావిత భవనాలను తొలగించిన క్లియర్ ప్రాంతాన్ని క్షుణ్ణంగా మార్కింగ్ చేసి, డ్రైన్ల నిర్మాణం కోసం తక్షణమే ఇంజినీరింగ్ అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. డ్రైన్ నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టడంతో పాటు, ఎప్పటికప్పుడు నిర్మాణం పూర్తయిన ప్రాంతాల్లో మిగిలిపోయిన నిర్మాణ వ్యర్థాలను వెంటనే తొలగించి, ఆ స్థలాన్ని లెవల్ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల పురోగతిపై ప్రతిరోజూ క్రమం తప్పకుండా తనకు నివేదిక అందజేయాలన్నారు.నగర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అధికారులు సమన్వయంతో పనిచేసి విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. సమావేశంలో సిటి ప్లానర్ డి.రాంబాబు,ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపీ రెహ్మాన్, ఈఈ విష్ణు, డిఈఈ వెంకటరమణ, ఏడీహెచ్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ తరపున మంగళగిరి నుండి పోటీ చేయడానికి నేను సిద్ధం

- **కూటమి నిరంకుశ పాలనకు రైతులు స్వస్థి చెప్పే సమయం ఆసన్నమైంది**
- **వైఎస్ఆర్సీపీ పార్టీ తరపున జగన్ అవకాశం ఇస్తే మంగళగిరి నుండి పోటీ చేయడానికి నేను రెడీ**



**గుంటూరు ఆగస్టు 3 (మనం న్యూస్ ప్రతినిధి):** తాడికొండ నియోజకవర్గం నిడుముక్కల్లో ఏ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 400 వ రోజుకి చేరిన రాజధాని రైతుల రిలే నిరసన దీక్ష.. కూటమి ప్రభుత్వం చేపట్టిన రెండవ దశ భూసేకరణ విషయంలో రైతులకు సరైన స్పష్టత ఇవ్వకపోవడం దురదృష్టకరమని తెలిపారు. రైతుల వద్ద భూములను ఉచితంగా తీసుకొని వ్యాపారవేత్తలకు బినాని కంపెనీలకు ఆ భూములను ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఈ భూములను అందరి సమక్షంలో బహిరంగంగా వేలంపాట వేసి వాటి మీద వచ్చే కోట్ల రూపాయలను రైతులకు ఇవ్వాలని తెలిపారు,రాబోవు రోజుల్లో కూటమి పార్టీ ఆనవాళ్లు తుడిచిపెట్టుకుపోతాయని కూటమి ప్రభుత్వం జెండా పీకేసి వైసిపి ప్రభుత్వం జెండా ఎగురవేయాలని వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని జోష్యం చెప్పారు. రాష్ట్రంలో వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు నుండి గుంటూరు వరకు విశాఖపట్నం నుండి విజయవాడ వరకు తిరిగారు కానీ రాజధాని ప్రాంతమైన నిడుముక్కల గ్రామం నుండి రాజధాని 7 లైన్ల వరకు తిరిగితే వచ్చే ఎన్నికలలో తిరుగులేని 175 కి 175 మెజారిటీతో గెలుస్తారని తెలియజేశారు, అదేవిధంగా గతంలో అధికారంలో ఉన్నప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మూడు రాజధానులు అనకపోతే ఇప్పటికీ మన రాష్ట్రంలో వైయస్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చి ఉండేది కానీ ఇప్పుడు అదే తప్పు మళ్ళీ చేస్తున్నారు మావి గావ్ అంటూ ప్రజల్లోకి తప్పుడు సమాచారం తీసుకొని వెళ్తున్నారు రాజధాని అమరావతి విషయంపై అన్ని పార్టీలు కలిసి ముందుకు పోవాలని హితవు పలికారు. ఐదు కోట్ల మంది మన రాష్ట్ర ప్రజల మనోభావాలను కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తుందని దుయ్యబట్టారు. ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ నిజాయితీ నిబద్ధతతో ముందుకు కొనసాగుతుంది అని అన్నారు. 1998లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు జన్మభూమి అని అనేక మంచి కార్యక్రమాలు చేపట్టినట్టు అదేవిధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన కూడా పలు ప్రజలకు మంచి పనులు చేసినట్టు తెలియజేశారు,త్వరలో కూటమి నిరంకుశ పాలనకు ప్రజలు బుద్ధి చెబుతారని తెలియజేశారు.రాష్ట్రంలో కుల రాజకీయాలకు ముగింపు పలకాలని ఈ అమరావతి రాజధాని ఏ కులానికి ఏ మతానికి ఏ పార్టీకి చెందినది కాదని తెలిపారు,రైతులందరూ కలిసి పార్టీలకు అతీతంగా ఈ 400 రిలే నిరసన దీక్షలో పాల్గొన్న రైతులకు రైతు కూలీలకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ దీక్ష ఆపేది లేదు కొనసాగిస్తానని తెలిపారు.

# ఉద్యానవన పంటల రక్షణకై జీవానా స్మార్ట్‌ను విడుదల చేసిన బాయర్




**అనంతపురం, ఆగస్టు, 03,(మనం న్యూస్)ః** డౌనీ మిల్ద్యూ, లేట్ బ్లైట్ వంటి వినాశకరమైన వ్యాధుల నుంచి అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలను రక్షించేందుకు రూపొందించిన తన సరికొత్త శిలీంద్రనాశక ఆవిష్కరణ జీవానా స్మార్ట్ ను విడుదల చేస్తున్నట్లు బాయర్ ఈరోజు ప్రకటించింది. ఈ సందర్భంగా బాయర్ క్రాప్ సైన్స్ డివిజన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఇండియా మోహన్ బాబు మాట్లాడుతూ ఎఫ్ఆర్ఏసీ గ్రూప్ 49కు చెందిన కొత్త క్రియాశీల పదార్థం ఆధారంగా పనిచేసే జీవానా స్మార్ట్, ద్రాక్ష, తీగజాతి జాతి పంటలు, బంగాళాదుంప మరియు టమాటా పంటల్లో అత్యుత్తమ వ్యాధి నియంత్రణను అందిస్తుందన్నారు. తద్వారా రైతులు పంట నాణ్యతను కాపాడుకోవడానికి, ఉత్పాదకతను పెంచుకోవడానికి మరియు తమ రాబడిని గరిష్ఠం చేసుకోవడానికి ఇది సహాయపడు తుందన్నారు. డౌనీ మిల్ద్యూ మరియు లేట్ బ్లైట్ ఉద్యాన పంటలను ప్రభావితం చేసే అత్యంత వినాశకరమైన వ్యాధుల్లో ముఖ్యమైనవి అని, రైతుల మొత్తం పంట సంరక్షణ వ్యయంలో దాదాపు సగం వరకు ఈ వ్యాధుల నియంత్రణకే ఖర్చవుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, సుదీర్ఘకాలం పాటు కొనసాగే అధిక తేమ కారణంగా వ్యాధుల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, సుస్థిర వ్యవసాయ పద్ధతులకు మద్దతు అందించడంతో పాటు నమ్మకమైన, దీర్ఘకాలిక రక్షణను కల్పించే వినూత్న పరిష్కారాలు రైతులకు అవసరమవు తున్నాయి అని బాయర్ దీన్ని తీసుకువచ్చిం దన్నారు. ఊమైసీట్స్ వల్ల కలిగే వ్యాధులపై శ్రేణిలో అత్యుత్తమ పనితీరును అందించే ఆధునిక కార్యాచరణ విధానంతో జీవానా స్మార్ట్ ఈ సవాలుకు పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు. వర్షపు పరిస్థితుల్లో కూడా సాధారణంగా 7 నుంచి 14 రోజుల వరకు రక్షణను అందిస్తూ ఇది అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందని, వర్షం తర్వాత కూడా ప్రభావాన్ని నిలుపుకునే దీని ప్రత్యేక గుణం, ఇప్పటికే ఉన్న ఆకులతో పాటు కొత్తగా ఏర్పడే ఆకుల పెరుగుదలనూ రక్షించే సామర్థ్యం రైతులు పంట జీవిత చక్రం అంతటా వ్యాధుల తీవ్రతను మరింత సమర్థంగా నిర్వహించేందుకు సహాయపడతాయని చెప్పారు.

# ప్రజల నుండి అందుతున్న పిర్యాదుల పరిష్కారం పై మరియు కోర్ట్ కేసులకు సంబంధించి వివిధ విభాగాధిపతులతో ప్రత్యేక సమావేశం జరిగింది.




**గుంటూరు నగర పాలక సంస్థ ఆగస్టు 3 (మనం న్యూస్ ప్రతినిధి)ః** ప్రజల నుండి అందే పిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, నిర్దేశిత గడువులోపు పిర్యాదులను పరిష్కరించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ నగర పాలక సంస్థ విభాగాదిపతులను ఆదేశించారు.సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రజల నుండి అందుతున్న పిర్యాదుల పరిష్కారం పై మరియు కోర్ట్ కేసులకు సంబంధించి వివిధ విభాగాధిపతులతో ప్రత్యేక సమావేశం జరిగింది. సదరు సమావేశం కమిషనర్ మాట్లాడుతూ,ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అధిక ప్రాదాన్యతనిస్తున్నారని, ప్రజల నుండి అందే పిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని అధికారులను ఆదేశించారు. పిర్యాదులను పరిష్కరించే ముందు తరువాత ఫోటోలను తప్పనిసరిగా అప్ లోడ్ చేయాలన్నారు.పిర్యాదులను నిర్దేశిత గడువు పూర్తైనప్పటికి పరిష్కరించని అధికారులు మరియు సిబ్బంది పై చర్యలు తీసుకొనుట జరుగుతుందని హెచ్చరించారు.పిర్యాదుల పరిష్కారంలో సమస్యలేమైనా ఉంటె ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నగర పాలక సంస్థ కాల్ సెంటర్ కు వస్తున్న పిర్యాదుల పరిష్కారంలో కూడా ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని,ప్రజల వద్ద నుండి ఎక్కువగా ఏ సమస్య పై పిర్యాదులు అందుతున్నది గుర్తించి,వాటిని పరిష్కరించి, మరలా అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా త్రాగు నీరు, యు.జి.డి.,స్ట్రీట్ లైటింగ్ కి సంబంధించి అందే పిర్యాదులను వెంటనే పరిష్కరించలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అన్నా కాంటీన్ ల వద్ద పారిశుధ్యం,సరిగా ఉండుట లేదని పిర్యాదులు అందుతున్నాయని,కాంటీన్ ల వద్ద పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వచ్చే సోమవారం నాటికి ప్రజల నుండి అందిన అన్ని పిర్యాదులు పూర్తి స్తాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విభాగాల వారీగా కోర్టు కేసుల వివరాలను సమీక్షించి,పట్టణ ప్రణాళిక, రెవిన్యూ విభాగాలకు సంబంధించి ఎక్కువగా కేసులు ఉండుట గమనించి అసహనం వ్యక్తం చేసి,నగర పాలక సంస్థ పై ఫైల్ అయిన కేసులకు సంబంధించి వెంటనే పారావైజ్ రిమారక్స్ మరియు కౌంటర్ ఫైల్స్ ను దాఖలు చేయాలని విభాగాదిపతులను ఆదేశించారు.సమావేశం నందు సియంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, సిటీ ప్లానర్ రాంబాబు, యస్ఈ సుందర్రామి రెడ్డి, డి.సి.పి సూరజ్ కుమార్, యంహెచ్ఓ డాక్టర్ సురేష్, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోటప్పకొండలో వైభవంగా త్రికోటేశ్వరస్వామి సహస్ర ఘట్టాభిషేకం

▸▸ **భక్తిశ్రద్ధలతో పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ**



**నరసరావుపేట, ఆగస్టు 3: (మనం న్యూస్ ప్రతినిధి) :** పల్నాడు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం సహస్ర ఘట్టాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.వేద పండితుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయ ఆవరణ ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. వేలాది మంది భక్తులు ఈ మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరయ్యారు. ఆలయ అర్చకులు,వేద పండితులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సహస్ర ఘట్టాభిషేకంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## సహస్ర ఘట్టాభిషేకం విశిష్టత...

శైవ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన సేవలలో సహస్ర ఘట్టాభిషేకం ఒకటి. వెండి, రాగి లేదా మట్టి ఘటాలలో పవిత్ర నదీజలాలు, తీర్థాలు, సుగంధ ద్రవ్యాలు, ఔషధ జలాలు నింపి వేద మంత్రాలు, రుద్రపారాయణం, శివపంచాక్షరి మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకం నిర్వహిస్తారు. 'సహస్ర' అంటే వెయ్యి, 'ఘటాలు' అంటే కలశాలు. వెయ్యి కలశాలలో పవిత్ర జలాలను నింపి పరమశివునికి అభిషేకం చేయడం వల్ల సకల పాపాలు తొలగి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, కుటుంబ సౌఖ్యం, మనశ్శాంతి కలుగుతాయని భక్తుల విశ్వాసం. అభిషేకం అనంతరం మహానైవేద్యం సమర్పించి హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమం మొత్తం భక్తి, ఆధ్యాత్మికత నిండిన వాతావరణంలో కొనసాగింది. కోటప్పకొండలో జరిగిన ఈ సహస్ర ఘట్టాభిషేక మహోత్సవం భక్తుల విశేష ఆదరణతో విజయవంతంగా ముగిసింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, దేవాలయం ప్రధాన అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించారు




**గుంటూరు నగర పాలక సంస్థ ఆగస్టు 3 (మనంప్రతినిధి)ః** గుంటూరు నగరపాలక సంస్థ పిజిఆర్ఎస్ కు ప్రజల నుండి అందే ఫిర్యాదులను పూర్తి స్తాయిలో పరిష్కరించి, అవి మరలా పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ నగర పాలక సంస్థ విభాగాదిపతులను ఆదేశించారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ,క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కార పురోగతిపై విభాగాధిపతులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేవలం కాగితాల మీద లేదా ఆన్లైన్ రికార్డుల్లో అర్జీలను పరిష్కరించినట్లు చూపడం సరికాదని, క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారు సంతృప్తి చెందేలా పనులు జరగాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదుల పై తక్షణ స్పందన ఉండాలన్నారు. అర్జీల్లో ఏదైనా సమస్య పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.పిజిఆర్ఎస్ ద్వారా 52 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 12, ఇంజినీరింగ్ విభాగం 18, రెవెన్యూ విభాగం 14, ప్రజారోగ్య విభాగం 4, ఉపా సెల్ విభాగం 2, అకౌంట్స్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కిషోర్, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, సిటీ ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిసిపి సూరజ్ కుమార్,ఏఓ జిటి నాయుడు, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

# అవయవదానం పై యువతలో అవగాహన పెరగాలి

▸▸ **అవయవదానం అంటే మరో జీవితానికి పునర్జన్మ ఇవ్వడమే**

▸▸ **విద్యార్థులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపు**

**గుంటూరు పశ్చిమ ఆగస్టు 3 (మనం న్యూస్ ప్రతినిధి)ః** అవయవదానం అంటే మరో జీవితానికి పునర్జన్మ ఇవ్వడమేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరులో జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, బ్రహ్మకుమారీస్ సభ్యులు, అవయవదానంపై అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. అవయవదానం కోసం ముందుకు వచ్చే ప్రతి వ్యక్తి నిజమైన ముఖ్య అతిథిగా అని, వేదికపై కూర్చున్నవారు కాదు సమాజానికి జీవదానం చేసే వారే ప్రత్యేక అతిథులని గళ్ళా మాధవి పేర్కొన్నారు. మనిషి చిరకాలం సమాజంలో నిలిచిపోవాలంటే రెండు మార్గాలే ఉన్నాయని,ఒకటి సమాజానికి అందించే సేవ, రెండోది అవయవదానం అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ఈ రెండు రూపాల్లో మనిషి ఎప్పటికీ ప్రజల మదిలో జీవిస్తాడని పేర్కొన్నారు. అవయవదానం కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన విషయం కాదని, అది ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని ప్రభావితం చేసే మహోన్నతమైన మానవతా కార్యక్రమమని వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు దేశ భవిష్యత్తు అని, యువత ఆలోచనలే రేపటి భారతదేశ దిశను నిర్ణయిస్తాయన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాల్సిన బాధ్యత యువత పై ఉందని, అవయవదానం వంటి మానవతా కార్యక్రమాలపై అవగాహన పెంచి మరింత మందిని ప్రేరేపించాలని కోరారు.ఒక సైనికుడు అనేక మంది ప్రాణాలను కాపాడినట్లే, ఒక అవయవదాత మరణానంతరం ఎనిమిది మందికి వరకు కొత్త జీవితం అందించగలడని ఎమ్మెల్యే తెలిపారు. అందుకే అవయవదానం చేసిన వ్యక్తులకు ప్రభుత్వం గౌరవప్రదమైన లాంఛనాలతో వీడ్కోలు పలికే విధానాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. అవయవదానం ద్వారా ఒక వ్యక్తి జీవితాంతం మరొకరిలో జీవిస్తూనే ఉంటాడని అన్నారు.సమాజానికి బాధ్యతాయుత పౌరులుగా ఎదగడంతో పాటు మరణానంతరం కూడా మానవాళికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విద్యార్థులకు సూచించారు.



# ప్రతి ఫిర్యాదుకు చట్టబద్ధమైన పరిష్కారం

- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పోలీసింగ్
- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



గుంటూరు ఆగస్టు 3( మనం న్యూస్ ప్రతినిధి)ః ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనం కలిగిన పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటునా న్నమని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన, పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా 209 ఫిర్యాదులను స్వీకరించి ఒక్కో వినతిని పరిశీలించారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందిన ఫిర్యాదులను వెంటనే ఆన్లైన్ విధానంలో సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి, నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. అలాగే, ఫిర్యాదు పరిష్కారమైన అనంతరం సంబంధిత ఫిర్యాదుదారునికి సమాచారం అందించి,వారి అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాతే పిటిషన్ను ముగించాలని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలకే పరిమితం కాకుండా, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతతో, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు ఫిర్యాదుల నమోదు, దరఖాస్తుల స్వీకరణ, ఇతర అవసరమైన ప్రక్రియల్లో జిల్లా పోలీస్ సిబ్బంది సహకారం అందించి, సులభంగా తమ సమస్యలను తెలియజేసే అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా గుంటూరులోని అమ్మ చారిటబుల్ ట్రస్ట్, సాయినగర్ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ఎస్పీ అభినందించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, వృద్ధులు,నిరుపేదలకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటోందని పేర్కొంటూ ట్రస్ట్ ప్రతినిధులను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ డీఎస్పీ పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్

**అశుతోష్ శ్రీ వాస్తవ**

గుంటూరు, ఆగస్టు 3 :( మనం న్యూస్ ప్రతినిధి)ః ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజలు అందిస్తున్న అర్జీల పరిష్కారం నాణ్యతతో కూడినదై ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు .జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశారు.ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజలు తమ సమస్యల సత్వర పరిష్కారం కోసం అర్జీలను అందజేస్తుంటారని వారి అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలన్నారు. అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, పరిష్కారం సాధ్యంకాని అంశాలపై స్పష్టమైన కారణాలను అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా జిల్లాలో పి.జి.ఆర్.ఎస్ కు మొత్తం 731 అర్జీలు అందాయి. అందులో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 420, పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 209 అర్జీలు, గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 13 అర్జీలు, తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 27 అర్జీలు, గుంటూరు నగర పాలక సంస్థకు 52, మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో 10 అర్జీలు అందాయి.ఈ కార్యక్రమం లో డిఆర్ఓ షేక్ ఖాజావలి, జెడ్పి సి ఈ ఓ జ్యోతి బసు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయలక్ష్మి, డి పి ఓ సాయి కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, పశు సంవర్ధక శాఖ అధికారి సత్యానారాయణ, ఆర్ టి ఓ శ్రీహరి రావు,ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# ఉద్యానవన పంటల రక్షణకై జీవానా స్మార్ట్‌ను విడుదల చేసిన బాయర్




విజయవాడ, ఆగస్టు, 03,(మనం న్యూస్)ః డౌనీ మిల్డ్యూ, లేట్ బ్లైట్ వంటి వినాశకరమైన వ్యాధుల నుంచి అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలను రక్షించేందుకు రూపొందించిన తన సరికొత్త శిలీంద్రనాశక ఆవిష్కరణ జీవానా స్మార్ట్ ను విడుదల చేస్తున్నట్లు బాయర్ ఈరోజు ప్రకటించింది. ఈ సందర్భంగా బాయర్ క్రాప్ సైన్స్ డివిజన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఇండియా మోహన్ బాబు మాట్లాడుతూ ఎఫ్ఆర్ఏసీ గ్రూప్ 49కు చెందిన కొత్త క్రియాశీల పదార్థం ఆధారంగా పనిచేసే జీవానా స్మార్ట్, ద్రాక్ష, తీగజాతి జాతి పంటలు, బంగాళాదుంప మరియు టమాటా పంటల్లో అత్యుత్తమ వ్యాధి నియంత్రణను అందిస్తుం దన్నారు. తద్వారా రైతులు పంట నాణ్యతను కాపాడుకోవడానికి, ఉత్పాదకతను పెంచుకోవడానికి ,తమ రాబడిని గరిష్ఠం చేసుకోవడానికి ఇది సహాయపడు తుందన్నారు. డౌనీ మిల్డ్యూ మరియు లేట్ బ్లైట్ ఉద్యాన పంటలను ప్రభావితం చేసే అత్యంత వినాశకరమైన వ్యాధుల్లో ముఖ్యమైనవి అని, రైతుల మొత్తం పంట సంరక్షణ వ్యయంలో దాదాపు సగం వరకు ఈ వ్యాధుల నియంత్రణకే ఖర్చవుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, సుదీర్ఘకాలం పాటు కొనసాగే అధిక తేమ కారణంగా వ్యాధుల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, సుస్థిర వ్యవసాయ పద్ధతులకు మద్దతు అందించడంతో పాటు నమ్మకమైన, దీర్ఘకాలిక రక్షణను కల్పించే వినూత్న పరిష్కారాలు రైతులకు అవసరమవు తున్నాయి అని బాయర్ దీన్ని తీసుకువచ్చిం దన్నారు. ఊమైసీట్స్ వల్ల కలిగే వ్యాధులపై శ్రేణిలో అత్యుత్తమ పనితీరును అందించే ఆధునిక కార్యాచరణ విధానంతో జీవానా స్మార్ట్ ఈ సవాలుకు పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు. వర్షపు పరిస్థితుల్లో కూడా సాధారణంగా 7 నుంచి 14 రోజుల వరకు రక్షణను అందిస్తూ ఇది అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందని, వర్షం తర్వాత కూడా ప్రభావాన్ని నిలుపుకునే దీని ప్రత్యేక గుణం, ఇప్పటికే ఉన్న ఆకులతో పాటు కొత్తగా ఏర్పడే ఆకుల పెరుగుదలనూ రక్షించే సామర్థ్యం రైతులు పంట జీవిత చక్రం అంతటా వ్యాధుల తీవ్రతను మరింత సమర్థంగా నిర్వహించేందుకు సహాయపడతాయని చెప్పారు.

# గ్యాస్ట్రో క్యాన్సర్లపై యశోద అలుపెరగని పోరు..

- అత్యాధునిక రోబోటిక్ శస్త్రచికిత్సలతో ప్రాణదానం
- ఆధునిక వైద్య సాంకేతికతతో జీర్ణకోశ వ్యాధులకు సురక్షితమైన సమగ్ర చికిత్సలు
- క్యాన్సర్ కణితులను కచ్చితత్వంతో తుదముట్టించే అద్భుత అస్త్రం 'ఎంఆర్ లీనాక్'
- మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వ్యసనాలతోనే పెరుగుతున్న ప్రాణాంతక ముప్పు
- వ్యాధి లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రాణాలకే ప్రమాదమని వైద్యుల తీవ్ర హెచ్చరిక
- ఎండోస్కోపీ నుంచి రోబోటిక్ సర్జరీ వరకు ఒకే ప్రాంగణంలో అత్యుత్తమ అంతర్జాతీయ సేవలు
- గుంటూరు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన యశోద ఆసుపత్రి వైద్యులు వెంకటేష్ శ్రీపతి



గుంటూరు : ఆగస్టు 3 (మనం న్యూస్ ప్రతినిధి)ః గుంటూరు వేదికగా జరిగిన మీడియా సమావేశంలో మలక్పేట యశోద ఆసుపత్రి ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వెంకటేష్ శ్రీపతి జీర్ణకోశ వ్యాధుల తీవ్రత, అందుబాటులోకి వచ్చిన ఆధునిక చికిత్సా విధానాలపై కీలక విషయాలు వెల్లడించారు. వేగంగా విస్తరిస్తున్న జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ మహమ్మారి నియంత్రణలో ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం సంజీవనిలా మారుతోందని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో రోజురోజుకూ పెరుగుతున్న కడుపు, పేగు సంబంధిత రుగ్మతలపై ప్రజల్లో మరింత విస్తృతమైన అవగాహన తీసుకురావాల్సిన తక్షణ ఆవశ్యకత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఆధునిక కాలంలో జీవనశైలిలో వస్తున్న అనూహ్య మార్పులు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పక్కనపెట్టడమే అనేక అనర్థాలకు దారితీస్తోందని ఆయన విశ్లేషించారు.ప్రస్తుత యాంత్రిక జీవనంలో శారీరక శ్రమ లోపించడం, విపరీతమైన మానసిక ఒత్తిడి, జంక్ ఫుడ్ కు బానిసలవడం, నిరంతర ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాలు, నియంత్రణ లేని మధుమేహం, పెరిగిపోతున్న ఊబకాయం వంటివి జీర్ణవ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఈ కారణాల వల్లనే కాలేయం, ప్యాంక్రియాస్, అన్నవాహిక, కడుపు, పెద్దపేగు క్యాన్సర్ల బారిన పడుతున్న వారి సంఖ్య గతంలో ఎన్నడూ లేని విధంగా ఆందోళనకర స్థాయిలో పెరుగుతోంది. కడుపులో భరించలేని నొప్పి రావడం, ఆహారం మింగేటప్పుడు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవడం, హఠాత్తుగా ఆకలి మందగించడం,ఎలాంటి స్పష్టమైన కారణం లేకుండానే శరీర బరువు పడిపోవడం, మలంలో రక్తం పడటం వంటివి ఈ వ్యాధులకు సంబంధించిన ప్రాథమిక ప్రమాద ఘంటికలని గుర్తించాలి. ఈ లక్షణాలను గ్యాస్ట్రిక్ సమస్యే కదా అని తేలికగా తీసుకొని ఏమాత్రం అశ్రద్ధ చేసినా ప్రాణాలకే తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. తక్షణమే నిపుణులైన వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ ముప్పును సమర్థవంతంగా తిప్పికొట్టవచ్చు.జీర్ణకోశ సంబంధిత మొండి వ్యాధులను,సంక్లిష్టమైన గ్యాస్ట్రో క్యాన్సర్లను దీటుగా ఎదుర్కొనేందుకు యశోద ఆసుపత్రిలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా ఎంతో క్లిష్టమైన ఆపరేషన్లను అత్యంత సురక్షితంగా నిర్వహించేందుకు రోబోటిక్ విధానంలో చేసే శస్త్రచికిత్సలు రోగులకు వరంగా మారాయి. దీనికి తోడు అత్యాధునిక ఎండోస్కోపీ, కొలోనోస్కోపీ, ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ (ఈయూఎస్), ఈఆర్సీపీ, ల్యాపరోస్కోపిక్, అతి తక్కువ కోతతో చేసే మినిమల్ ఇన్వేసివ్ సర్జరీల ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు సైతం సునాయాసంగా చికిత్స అందిస్తున్నారు. ఒక రోగికి సంపూర్ణ చికిత్స అందించే క్రమంలో సర్జికల్ గ్యాస్ట్రో, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ, హెపాటోబిలియరీ, క్రిటికల్ కేర్ విభాగాలకు చెందిన నిష్ణాతులైన వైద్యుల బృందం అహర్నిశలు శ్రమిస్తూ, పరస్పర సమన్వయంతో అత్యుత్తమ సమగ్ర వైద్య సేవలు అందిస్తోంది.గ్యాస్ట్రో క్యాన్సర్ల చికిత్సలో అంతర్జాతీయ స్థాయిలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక 'ఎంఆర్ లీనాక్' (మాగ్నెటిక్ రెసోనెన్స్ లీనియర్ యాక్సిలరేటర్) సాంకేతిక పరిజ్ఞానం యశోద ఆసుపత్రిలో బ్రహ్మాస్త్రంలా పనిచేస్తోంది. యశోద యూనిట్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, వ్యాధిని కచ్చితంగా అంచనా వేసే అత్యున్నత స్థాయి ఇమేజింగ్ యంత్రాలు, 24 గంటలూ అందుబాటులో ఉండే అత్యవసర సేవలు, అధునాతన ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు (ఐసీయూ), ఇంటర్వెన్షనల్ రేడియాలజీ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. కాలేయ, ప్యాంక్రియాటిక్ శస్త్రచికిత్సల కోసం ప్రత్యేకంగా ప్రావీణ్యం పొందిన బృందాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి. రోగ నిర్ధారణ పరీక్షల నుంచి మొదలుకొని సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఆ తర్వాత రోగి పూర్తిగా కోలుకుని సాధారణ జీవితం గడిపే వరకూ అవసరమైన పునరావాస కార్యక్రమాలన్నీ ఒకే ప్రాంగణంలో అందించడం యశోద ఆసుపత్రికి ఉన్న ప్రత్యేకత. వ్యాధులను తొలిదశలోనే గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి పూర్తిస్థాయిలో బయటపడే అవకాశాలు మెండుగా ఉంటాయని, అందుకే ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ క్రమం తప్పకుండా ప్రివెంటివ్ హెల్త్ చెకప్లు చేయించుకోవాలని వైద్యులు వెంకటేష్ శ్రీపతి విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ విభాగాధిపతి వీరంకి వెంకటేశ్వరరావు, గుంటూరు ప్రాంత అసిస్టెంట్ మార్కెటింగ్ మేనేజర్ తిమోతి తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు వైద్యులు వెంకటేష్ శ్రీపతి సావధానంగా బదులిచ్చి వారి అనుమానాలను నివృత్తి చేశారు.

# ఓటు పోతుందని ఆందోళన చెందవద్దు

- ఆగస్టు 30 వరకు క్లెయిమ్లు, అభ్యంతరాలకు అవకాశం
- అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితా ప్రచురణ
- ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు కావాలి
- ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ
- ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు నమోదు అవకాశం ఉంది
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ



విజయవాడ: ఆగస్టు 3,(మనం న్యూస్)ః జిల్లా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన నేపథ్యంలో జాబితాలో పేరు లేకపోవడంతో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ తెలిపారు. జూలై 31 నుంచి ఆగస్టు 30, 2026 వరకు క్లెయిమ్లు, అభ్యంతరాలు స్వీకరించే అవకాశం ఉన్నందున, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు నమోదు, సవరణలు చేసుకోవాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ - సర్) చేపట్టినట్లు తెలిపారు. 2002లో ఓటరుగా నమోదైన వారి ఓటును ప్రస్తుత ఓటుతో అనుసంధానం చేసే ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. ఈ ప్రక్రియలో జిల్లాలో మొత్తం 29,361 డబుల్ ఎంట్రీలను గుర్తించి ముసాయిదా జాబితా రూపొందించినట్లు వెల్లడించారు. ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా, తప్పులులేకుండా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ముసాయిదా జాబితాలో పేరు లేకపోవడం, పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపులు అవసరమైతే ఆగస్టు 30, 2026 వరకు సంబంధిత బూత్ లెవల్ అధికారి (బిఎల్ఓ), తహశీల్దార్, సహాయ ఎన్నికల నమోదు అధికారి (అఉఖ), ఎన్నికల నమోదు అధికారి (ఉఖ) కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తమ చిరునామాలోనే నివసిస్తున్నప్పటికీ జాబితాలో పేరు లేకపోయిన వారు లేదా పొరపాటున మరణించిన వారిగా నమోదు చేయబడిన వారు ఫారం-6 ద్వారా తిరిగి నమోదు చేసుకోవాలని సూచించారు. రెండు ప్రాంతాల్లో ఓటు నమోదై ఉన్నవారు తమకు కావాల్సిన నియోజకవర్గంలో ఓటును కొనసాగించేందుకు ఫారం-8 ద్వారా బదిలీ చేసుకోవచ్చని తెలిపారు. సవరణల ప్రక్రియలో భాగంగా జూలై 31 నుంచి సెప్టెంబర్ 28, 2026 వరకు నోటీసుల జారీ, క్లెయిమ్లు, అభ్యంతరాల పరిశీలన, విచారణ, పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అవసరమైన వివరాలు సమర్పించని వారు లేదా సమర్పించిన వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న వారికి నోటీసులు జారీ చేస్తామని, అలాంటి వారు నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించాలని సూచించారు.

### ఓటరు నమోదు లేదా వివరాల ధృవీకరణ కోసం క్రింది పత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పించవచ్చు

ప్రభుత్వం/పీఎస్యూ ఉద్యోగి లేదా పింఛనుదారుల ఐడీ / పిఆర్ఓ

01-07-1987కు ముందు ప్రభుత్వం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రం

జనన ధ్రువీకరణ పత్రం

పాస్పోర్ట్

మెట్రిక్యులేషన్ లేదా విద్యా ధ్రువపత్రం

శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం (పి.ఆర్.సి)

అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం

ఓబిసి /ఎస్.సి / ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం

కుటుంబ రిజిస్టర్

ప్రభుత్వం జారీ చేసిన భూమి లేదా ఇంటి కేటాయింపు ధ్రువీకరణ పత్రం

అన్ని క్లెయిమ్లు, అభ్యంతరాల పరిష్కారం అనంతరం 2026 అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రచురించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ నిరంతర ప్రక్రియ అని పేర్కొంటూ, 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఫారం-6తో పాటు ఎన్జర్-డి. సమర్పించి కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైన సవరణలు గడువులోపు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ నాయకులు చేసిన అబియోగాలను ఖండించిన కూటమి నాయకులు



నందిగావం,

ఆగష్టు3(మనం న్యూస్)ః కొన్ని రోజులుగా కొన్ని వాట్సప్ గ్రూపులలో వస్తున్న కొణతాలపల్లి సచివాలయ మార్పు విషయంలో నిజానిజాలను వెల్లడించిన కూటమి నాయకులు.ఈ కొణతాలపల్లి గ్రామంలోని సచివాలయం ఊరి చివరన ఒక గేటెడ్ కమ్యూనిటీ లో ఉండటం సాయంత్రం అయ్యేసరికి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. అని అలానే పరిపాలనా సౌలభ్యం కొరకు 2024 సంవత్సరంన వైఎస్ఆర్సిపి నుంచి గెలిచిన సర్పంచ్ గారి తీర్మానంతో ఈ యొక్క సచివాలయాన్ని ఇంతకుముందు ఉన్న పంచాయతీ ఆఫీస్ నందు మార్చడం జరిగింది.అలాగే వీరులపాడు మండలంలోని తెలుగుదేశం పార్టీ అన్ని గ్రామాలు కలిసి మంచి ఐక్యతతో ఉన్నారు మీరు లేనిపోని అభియోగాలు చేసి తెలుగుదేశం పార్టీ పైన నాయకుల పైన బురద పూయాలని చూస్తే దానికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తది అని కూటమి నాయకులు తెలియజేయడం జరిగింది.పెద్దాపురంలోని నాయకులకు బహిరంగ సవాల్ విసిరిన నిమ్మల రాజేంద్ర మీరు ముందు గ్రామంలో మీరు చేసిన అభివృద్ధి ఏంటో మండలంలో మేం చేసిన అభివృద్ధి ఏంటో తెలుసుకుందాం మీకు విశ్వనీయత కనక ఉంటే మీరు నందిగామలో జరుగుతున్న అటువంటి అభివృద్ధిలో నిన్న మాట్లాడారు కేంద్రీయ విద్యాలయం మరియు హాస్పటల్ గురించి మీకు వాటి గురించి మాట్లాడే అర్హత కానీ స్థాయి గాని లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కాకముందే వంద పడకల ఆసుపత్రి 50 శాతం అయి కేంద్రీయ విద్యాలయం అడ్మిషన్లు కూడా జరుగుచున్నవి.కావునా ఏదైనా మాట్లాడే ముందు ఏదైనా అభియోగం చేసే ముందు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడటం మంచిది.ఈ కార్యక్రమంలో వీరులపాడు మండల కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఫొటోగ్రఫీ పోటీల్లో భాగస్వాములుకండి

- ఎంట్రీలకు ఈ నెల 5వ తేదీ గడువు
- మూడు విభాగాల్లో ప్రపంచ ఫొటోగ్రఫీ డే పోటీలు
- ఔత్సాహికులు పోటీలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఆగష్టు,03,(మనం న్యూస్)ః** ఈ నెల 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేయనున్నామని, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 6 గంటలులోగా ఎంట్రీలు సమర్పించాలని, గడువు పొడిగింపు ఉండదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ఫోటో జర్నలిస్టులు, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు, స్టూడియో ఫొటోగ్రాఫర్లు పోటీల్లో పాల్గొనవచ్చునన్నారు. మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నామని.. మొదటి విభాగంలో జిల్లాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ వారసత్వం, పర్యాటకం, సంస్కృతి అంశాల్లో ఫొటో ఎంట్రీలు పంపొచ్చన్నారు. రెండో విభాగంలో యువత, పీ4, ఆర్థికాభివృద్ధి-సంక్షేమం అంశాలు, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో పోటీ ఉంటుందన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ బహుమతి గా రూ. 10 వేలు,ద్వితీయ బహుమతి కింద రూ. 7 వేలు తృతీయ బహుమతి గా రూ. 4 వేలు నగదు బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక నగదు బహుమతులు అందించనున్నట్లు వివరించారు. ఒక ఫొటోగ్రాఫర్ ఒక విభాగం నుంచి మూడు ఫొటోలు, అదేవిధంగా మొత్తం మూడు విభాగాల నుంచి తొమ్మిది ఫొటోలు పంపవచ్చన్నారు. 2025, జూన్ 12 నుంచి 2026, జులై 31 మధ్య తీసిన ఫొటోలై ఉండాలని.. ఫొటో సైజు 12గీ10 ఉండాలని, ఫొటోలు ఎన్టీఆర్ జిల్లాలో మాత్రమే తీసి, పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగించేవిగా ఉండాలని వివరించారు. వాటర్ మార్క్, మార్ఫింగ్ వంటి వాటిని అనుమతించడం జరగదని.. ఉత్తమ ఫొటోల ఎంపిక విషయంలో న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయమని తెలిపారు. ఒరిజినల్ ఫొటో ఎంట్రీలను డీపీఆర్వో కార్యాలయం, స్టేట్ గెస్ట్ హౌస్, విజయవాడ -520002 చిరునామాకు నేరుగా లేదా పోస్టల్ ద్వారా సమర్పించవచ్చన్నారు. ఇతర వివరాలకు కె.రవి, డివిజనల్ పీఆర్వో (9010156550) ను సంప్రదించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# రైతులు కోరిన విధంగా ల్యాండ్ పూలింగ్ నకు కాలవ్యవధి నిర్ణయిస్తామన్నారు. అంతిమంగా రాజధాని ప్రాంత రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతోనే కృషి చేస్తున్నామన్నారు

**గుంటూరు, ఆగస్టు 3 : (మనం న్యూస్ ప్రతినిధి)ః** రాజధాని ప్రాంత రైతుల ప్రయోజనాలే పరమావధిగా వివిధ ప్రాజెక్టులు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల శాఖ మాత్యులు పొంగూరు నారాయణ స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్,జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ,సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్ భార్గవ తేజ తదితరులతో కలిసి తాడికొండ, మోతడక, కంతేరు గ్రామ రైతులతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రైల్వే లైను,ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులకు అవసరమైన భూమి సమీకరణ గురించి రైతులతో విపులంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను కాపాడుతూనే ప్రాజెక్టులను చేపడుతున్నామన్నారు. తాడికొండ, మోతడక గ్రామాల రైతులు ల్యాండ్ పూలింగ్ కు ముందుకు వచ్చారని, అలాగే కంతేరు గ్రామ రైతులు మరొకసారి గ్రామ రైతులతో మాట్లాడి తెలియజేస్తామని అన్నారని వివరించారు. అదేవిధంగా రైతులు కోరిన విధంగా ల్యాండ్ పూలింగ్ నకు కాలవ్యవధి నిర్ణయిస్తామన్నారు. అంతిమంగా రాజధాని ప్రాంత రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతోనే కృషి చేస్తున్నామన్నారు.ఈ సమావేశం లో మూడు గ్రామాల రైతులతో పాటు సి ఆర్ డి ఏ అడిషనల్ కమిషనర్ కార్తీక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ,డిఆర్ఓ షేక్ ఖాజావలి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో క్యాష్ ఆఫ్ డూయింగ్ బిజినెస్




- **డబ్బులు ఇవ్వకపోతే ఏ కంపెనీ రాష్ట్రంలో నిలవలేదు**
- **పారిశ్రామికవేత్తలకు నారా లోకేష్ క్షమాపణలు చెప్పాలి**
- **వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్.**
- **లంచాలు ఇవ్వలేకనే టాటా పవర్ ఒడిశాకు వెళ్లిపోయింది.**
- **వీడిన 6 కంపెనీల వల్ల రూ. 12 వేల కోట్ల పెట్టుబడులు వెనక్కి.**
- **రెండేళ్లలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు.. పచ్చి అబద్ధం.**
- **కేంద్ర ప్రభుత్వ సమాచారం ప్రకారం వెలుగులోకి వాస్తవాలు.**
- **రెండేళ్లలో వచ్చినవి 10 ప్రాజెక్టులు పూర్తయినవి రెండు.**
- **తద్వారా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు కేవలం రూ.6,500 కోట్లు మాత్రమే.**
- **వివరాలు వెల్లడించిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్**

**తాడేపల్లి,ఆగష్టు 3(మనం న్యూస్).:** రాష్ట్రంలో పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం లేదని, టాటా పవర్ సహా పలు ప్రముఖ సంస్థలు ఆంధ్రప్రదేశ్ను విడిచి ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోవడం ఇందుకు నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్' అంటూ ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, వాస్తవానికి రాష్ట్రంలో 'క్యాష్ ఆఫ్ డూయింగ్' మాత్రమే నడుస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డబ్బులు ఇవ్వకపోతే ఎంత పెద్ద కంపెనీ అయినా రాష్ట్రంలో నిలవలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. టాటా పవర్ రూ.6,675 కోట్ల పెట్టుబడితో రావాల్సి ఉండగా ఒడిశాకు వెళ్లిపోయిందని, ఇదే విధంగా హిందుస్తాన్ కోకాకోలా బేవరేజెస్, అజాద్ ఇండియా మొబిలిటీ, జిన్నా, జూపిటర్ రిన్యూవబుల్స్ వంటి పలు సంస్థలు కూడా రాష్ట్రాన్ని వీడాయని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు వచ్చాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ అధికారిక లెక్కలు మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. కేంద్ర సమాచారం ప్రకారం ప్రతిపాదించిన 10 ప్రాజెక్టుల్లో కేవలం రెండు మాత్రమే పూర్తయ్యాయని, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు కేవలం రూ.6,500 కోట్లు మాత్రమేనని తెలిపారు. పరిశ్రమలు ఎందుకు రాష్ట్రాన్ని విడిచి వెళ్తున్నాయో తెలుసుకునేందుకు స్వతంత్ర కమిటీ ఏర్పాటు చేయాలని అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు.

### పారిశ్రామిక వేత్తలను భయపెట్టి తరిమేస్తున్నారు.

రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని సకల శాఖల మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్భాటంగా ప్రచారాలు చేసుకుంటున్నారు తప్ప, వాస్తవంలో వేల కోట్ల పెట్టుబడులు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. డబ్బులు ఇస్తేనే కంపెనీలు పెట్టనిస్తాం, లేకపోతే బయటకు పంపించేస్తాం అనే రీతిలో ఇండస్ట్రియల్, సకల శాఖ మంత్రులు వ్యవహరిస్తున్నారు. పెట్టుబడి పెట్టే ముందు 'ఆంధ్రప్రదేశ్కు వెళ్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో' అని పారిశ్రామికవేత్తలు భయపడే పరిస్థితిని తీసుకొచ్చారు.

### రాష్ట్రాన్ని వీడి వెళ్లిన ప్రధాన పరిశ్రమలు(రూ. 12,890 కోట్ల పెట్టుబడులు ఆవిరి).

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో అనుమతులు పొంది, గ్రౌండ్ అయ్యే దశకు వచ్చిన సుమారు 6 ప్రముఖ కంపెనీలు ఈ ప్రభుత్వ వేధింపులు, లంచాల డిమాండ్ భరించలేక వెళ్లిపోయాయి. వాటి ద్వారా రూ. 12,890 కోట్ల పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయాయ. టాటా పవర్: నెల్లూరు జిల్లాలో వైఎస్సార్సీపీ హయాంలో జీవోలు ఇచ్చి ప్రోత్సహిస్తే, రూ. 6,675 కోట్ల పెట్టుబడితో రావలసిన టాటా కంపెనీ ఈ రోజు 'మేము ఏపీలో ఫ్యాక్టరీ పెట్టలేము' అని ఒడిశాకు తరలిపోయింది. హిందూస్థాన్ కోకాకోలా బేవరేజెస్ : అనకాపల్లి జిల్లా రాంపల్లిలో రూ. 1,200 కోట్ల పెట్టుబడితో పెట్టాల్సిన ఈ కంపెనీ, కూటమి ప్రభుత్వ ఒత్తిళ్లు తట్టుకోలేక ల్యాండ్ అలాట్మెంట్ వద్దంటూ వైదొలిగింది. ఆజాద్ ఇండియా మొబిలిటీ: శ్రీ సత్యసాయి జిల్లాలో రూ. 1,046 కోట్ల పెట్టుబడితో 2,500 మందికి ఉపాధి కల్పించాల్సిన ఈవీ ఎలక్ట్రికల్ వాహనాల కంపెనీ వేరే రాష్ట్రానికి వెళ్ళిపోయింది.జిన్నా డిఫెన్స్ ప్రాజెక్ట్ : అనంతపురం జిల్లా తిమ్మాపురంలో ల్యాండ్ అలాట్మెంట్ పొంది, ఈడీఎమ్ డిపాజిట్ చేసినా రూ. 1,150 కోట్ల ప్రాజెక్టును తమిళనాడుకు తరలించుకుపోయింది. జుపిటర్ రిన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్: అనకాపల్లి జిల్లాలో రూ. 2,700 కోట్ల పెట్టుబడి, 3,000 మందికి ఉపాధితో రావలసిన సంస్థ జీవో 38 ద్వారా రద్దు చేసుకుని వెళ్ళిపోయింది.

ఇండియన్ సెమీకండక్టర్స్, అదానీ మొబిలిటీస్, ఐలాట్ హెల్త్ సొల్యూషన్స్ వంటి సంస్థలు కూడా ఏపీ నుంచి పారిపోతున్నాయి.

### కేంద్ర నివేదికతో బయటపడిన అబద్ధాల గుట్టు.

రెండు సంవత్సరాల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు వచ్చాయని డబ్బా కొట్టుకుంటున్నారు. లోక్సభలో మా ఎంపీ మిథున్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి ఇచ్చిన లిఖితపూర్వక సమాధానమే వీళ్ల అబద్ధాలను బట్టబయలు చేసింది. కేంద్ర ప్రభుత్వ నివేదిక డీపీఐఐటీ ప్రకారం ఈ రెండేళ్లలో గ్రౌండ్ అయిన ప్రాజెక్టుల ప్రతిపాదనలు కేవలం 10. అందులో పూర్తయినవి కేవలం 2 మాత్రమే. వచ్చిన మొత్తం పెట్టుబడి రూ. 6,500 కోట్లు మాత్రమే. వచ్చిన ఉద్యోగాలు కూడా కేవలం 22,167. మరి 23 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అని పచ్చ మీడియా ద్వారా చెప్తున్న లెక్కలు ఎక్కడివి? చంద్రబాబు లెక్కలు తప్పా? లేక కేంద్ర ప్రభుత్వ నివేదిక తప్పా? ఎవరు అబద్ధాలు చెబుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి.

### నారా లోకేష్ క్షమాపణలు చెప్పరా !!

లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చి, లక్షల ఉద్యోగాలు వస్తే రాష్ట్రంలో స్టేట్ జీఎస్టీ 5 శాతం ఎందుకు తగ్గింది? ఆర్థిక లావాదేవీలు, ఉపాధి పెరుగుతున్నప్పుడు జీఎస్టీ పెరగాలి గానీ ఎందుకు పడిపోతుందో సకల శాఖ మంత్రి సమాధానం చెప్పాలి. అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీ వెళ్లిపోతే వైఎస్సార్సీపీ కారణమని, రాష్ట్ర ప్రజలంతా క్షమాపణ చెప్పాలని లోకేష్ మాట్లాడుతున్నారు. అమర్ రాజా కంపెనీలో లెడ్ శాతం గాలిలోనూ, భూమిలోనూ ప్రమాదకర స్థాయిలో ఉందని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కేంద్ర సంస్థ ఈపీటీఆర్ ఉమ్మడి నివేదిక ఇచ్చాయి. కార్మికుల బ్లడ్ శాంపుల్స్లో కూడా ఇది తేలడంతో హైకోర్టు ఆదేశాల మేరకే నిబంధనలు అమలు చేశాం. కోర్టు తీర్పును గౌరవించకుండా వారు వేరే రాష్ట్రానికి వెళ్తే వైఎస్సార్సీపీని నిందిస్తారా? మరి ఈ రోజు మీ 'క్యాష్ ఆఫ్ డూయింగ్' అవినీతి వల్ల రూ. 12,890 కోట్ల పెట్టుబడులు రాష్ట్రం నుంచి వెళ్లిపోతుంటే, దానికి లోకేష్ పారిశ్రామిక వేత్తలకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెబుతారా ??

### కంపెనీలు తరలిపోవడంపై విచారణ జరగాలి.

పరిశ్రమల పెట్టుబడులపై ప్రభుత్వం వాస్తవాలు చెప్పాలి. గత రెండేళ్లలో ఎన్ని ఎంఓయూలు చేసుకున్నారు? వాటి విలువ ఎంత? ఎంత పెట్టుబడి గ్రౌండ్ అయింది? రద్దయిన పరిశ్రమలెన్ని? పోయిన ఉద్యోగాలెన్ని? అనే వివరాలను నిజాయితీగా ప్రజల ముందు పెట్టాలి. రాష్ట్రం నుంచి వెళ్ళిపోతున్న కంపెనీల యజమానులను పిలిచి ఒక స్వతంత్ర కమిటీ ద్వారా విచారణ జరిపితే, ఈ ప్రభుత్వ అవినీతి, 'క్యాష్ ఆఫ్ డూయింగ్' అసలు స్వరూపం బయటపడుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు.

# నిరీక్షణకు ముగింపు.. 22ఏ అర్జీలకు శీఘ్ర పరిష్కారం

- **తాజాగా మరో ఏడుగురికి పత్రాల అందజేత**
- **అత్యంత పారదర్శకంగా దరఖాస్తుల పరిష్కారం**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**విజయవాడ, ఆగస్టు,03,(మనం ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 22-ఏ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అర్హులైన పట్టాదారులకు ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం జరిగేలా అన్ని స్థాయిల్లో సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 22ఏ నుంచి తొలగించి భూ యాజమాన్య హక్కుల పునరుద్ధరణకు సంబంధించి సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. ఏడు కేసులకు సంబంధించి 75 ఎకరాల 41 సెంట్లకు విముక్తి కల్పిస్తూ ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 22(ఏ) కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు పరిష్కారమైన కేసులకు సంబంధించి అర్జీదారులకు పత్రాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి సత్వర పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. భూ వివాద రహిత గ్రామాలు లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. 22ఏ నిషేధిత భూముల జాబితాలో పొరపాటున నమోదైన పట్టా భూముల తొలగింపు అధికారం రెవెన్యూ డివిజనల్ అధికారులకు బదలాయించడం వల్ల మరింత వేగంగా అర్జీల పరిష్కారం జరుగుతుందన్నారు. కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ కార్యాచరణపై అర్జీదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# విక్కుర్తి కి ఘన సత్కారం



**మనం న్యూస్ ఆగస్టు 3 :** అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్గా నియమితులైన విక్కుర్తి శ్రీనివాసరావును సోమవారం ఆయన కార్యాలయంలో కోడూరుకు చెందిన శ్రీ పాంచజన్య గీతా పారాయణ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు విక్కుర్తి శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఆయన నాయకత్వంలో అవనిగడ్డ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.శ్రీ పాంచజన్య గీతా పారాయణ సంఘం కోడూరు వ్యవస్థాపకులు అన్నం సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఆయన శిష్య బృందానికి చెందిన అన్నం యోగానంద్, ఉల్లి గురురంగప్రసాద్ మాస్టర్, కోట వెంకట సుబ్బారావు, కోట సత్యనారాయణ, సనకా శ్రీరాంబాబు మునగాల వెంకటస్వామి అద్దంకి రమేష్ పడమటి శ్రీనివాసరావు బండే ఆంజనేయులు సంఘ సభ్యులు తదితరులు విక్కుర్తి శ్రీనివాసరావును కలిసి అభినందనలు తెలిపారు.విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ పాంచజన్య గీతా పారాయణ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మహిళా రిజర్వేషన్ అమలులో మార్పు కోరిన సీపీఐ మహిళా సమాఖ్య




**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 3 (మనం న్యూస్)**: మహిళా రిజర్వేషన్ అమలును జనగణన, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వంటి అంశాలతో ముడిపెట్టకుండా వెంటనే అమలు చేయాలని సీపీఐ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పించేందుకు సీపీఐ చేపట్టనున్న ప్రజా పాదయాత్రలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడలోని దాసరి భవన్లో మహిళా సమాఖ్య నాయకురాలు దుర్గాసి రమణమ్మ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో దుర్గాంబ మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందని, మహిళల భద్రత, హక్కుల పరిరక్షణలో కూడా విఫలమైందని విమర్శించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆమె ఆరోపించారు. మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, నెలకు రూ.1,500 ఆడబిడ్డ నిధి వంటి హామీలు అందరికీ చేరలేదని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు పాలకులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అవగాహన కల్పించేందుకు నగరవ్యాప్తంగా చేపట్టనున్న ప్రజా పాదయాత్రల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి, ఇజ్జడ లక్ష్మి, డి. సీతారావమ్మ, డి. పుష్ప, లంకా నాగమణి, అండిమాని నాగమణి, భాగ్యలక్ష్మి, బీసు శాంత, ఎస్కే నాగర్బీ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

▸▸ సంతకాలతో జిల్లా

**కలెక్టర్‌కు వినతి**



**హనుమాన్ జంక్షన్: ఆగస్ట్ 03 ( మనం న్యూస్)**: స్థానిక విజయవాడ రోడ్ లోని నండూరు వేణు గోపాలరావు వీధిలో డ్రైనేజీ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. వీధిలో మురుగు నీరు పారుదల సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మురుగు కాల్వ లేకపోవడంతో ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచిపోతుందని, దీనితో తీవ్ర దుర్వాసన వస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనితో దోమలు ఎక్కువగా పెరిగి అనారోగ్యం పాలై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మురుగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ మేరకు మాజీ వార్డు సభ్యులు గుమ్మడి శేషగిరి రావు, వి.ఏ.వి శ్రీనివాస్, ఎల్ నారాయణ రావు, కమల కుమారి, శ్రీ లక్ష్మీ,రజని కుమారి, హర్ష, యనిగళ్ల వెంకట రంగారావు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## బెజవాడ కనక దుర్గమ్మకు తాడేపల్లి గ్రామస్తుల ఆషాఢ సారె



**తాడేపల్లి, ఆగస్టు 3, మనం న్యూస్**: ఆషాఢమాసం సందర్భంగా దార్ల హేమ పద్మజ ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లి పశువుల హాస్పిటల్ వద్ద ఉన్న బ్రహ్మం గారి ఆలయం వద్ద నుండి సుమారు 200 మంది మహిళల భక్తులు డప్పులతో, కోలాటం,మేళా తాళలతో గ్రామ సారెను ఊరేగింపుగా తీసుకువచ్చారు. సంప్రదాయ దుస్తులు ధరించి ప్రదర్శనగా వచ్చి తాడేపల్లిలోని గ్రామ దేవతలకు సారె సమర్పించి పూజలు నిర్వహించారు పలు రకాల మిఠాయిలు, పండ్లు, చలిమిడితో కలిగిన సారెను సమర్పించారు. గురువు దాలియ్య ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి తాడేపల్లి లో ఉన్నటువంటి గ్రామ దేవతలకు అమ్మవార్లకు సమర్పించుకుంటూ డప్పు మేళ తాళాల కోలాటంతో బెజవాడ అమ్మవారికి ఆషాడ మాసంలో సారే సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దార్ల హేమ పద్మజా, కోలాటం గురువు దాలియ్య గారు ,మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మంగళగిరిలో వైఎస్సార్సీపీ యువజన, విద్యార్థి విభాగాల ముఖ్య సమావేశం



**మంగళగిరి, ఆగస్టు 3, మనం న్యూస్**: మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ్శ్రీ జగన్ మోహన్ రెడ్డిఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జ్ దొంతి రెడ్డి వేమరెడ్డి అధ్యక్షతన సోమవారం ఉదయం యువజన విభాగంమరియు విద్యార్థి విభాగాల ముఖ్య సమావేశం జరిగింది.విద్యార్థి నియోజకవర్గ విభాగం అధ్యక్షులు పులగం సందీప్ రెడ్డి, యువజన విభాగం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ గౌస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించ బడింది.వేమారెడ్డి మాట్లా డుతూ సమావేశంలో పార్టీ అధిష్టానం ఆదేశాలతో ్శ్రీ నియామకాల్లో జరిగిన అవకతవకలపై, నిరద్యోగ భృతి, ఫీజు రియంబర్స్మెంట్ గురించి చేయవలసిన కార్యాక్రమ లపై రాబోయే రోజుల్లో చేపట్టా ల్సిన కార్యాచరణ, అలాగే యువత మరియు విద్యా ర్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితమై పనిచే యాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ మంగళగిరి మండలం అధ్యక్షులు నాలీ వెంకటకృష్ణా, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, దుగ్గిరాల మండలం అధ్యక్షులు తాడిపోయిన శివగోపయ్య రాష్ట్ర యువజన జనరల్ సెక్రెటరీ ఉదరపు గోపినాథ్ పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

▸▸ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

▸▸ వైసిపి మేక వెంకట ప్రతాప్ అప్పారావు



**నూజివీడు, ఆగస్టు 3 (మనం న్యూస్)**: డీఎస్సీ-2025లో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో సమగ్ర విచారణ జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. నూజివీడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను వినిపించారు.మాజీ ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డీఎస్సీ నియామక ప్రక్రియపై అభ్యర్థుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలంటే స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని వారు కోరారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుతో ముడిపడిన అంశంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం మోస పూరిత హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చలేకపోవటం అలాగే వాలంటీర్లకు మా ప్రభుత్వం వస్తే ఒక్కొక్క వ్యక్తికి పదివేల రూపాయలు ఇస్తా అన్నారు మీరు ఎప్పుడు మోసపూరిత హామీలే ఇస్తారు తప్ప ప్రజలను మభ్య పెట్ట వేతప్ప మీ ప్రభుత్వం అంతా అవినీతిమయం కొండలను పిండి చేయడం అక్రమ మట్టి తవ్వకాలు తప్ప మీరు ప్రజలకు చేసింది ఏమీ లేదని అనుకొనియాడారుఅదేవిధంగా, విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని నాయకులు కోరారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్సీపీ నాయకులు విమర్శించారు. నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు మండల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు గ్రామ పార్టీ నాయకులు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## కళ్ళం పౌండేషన్ ఆధ్వర్యంలోవిద్యార్థినికి 60,000/- రూ... వేల విలువ గల ల్యాప్ టాప్ అందజేసిన కళ్ళం శివ గోవింద్ రెడ్డి,

తాడేపల్లి, ఆగస్టు 3, మనం న్యూస్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పెనుమాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో 1000 మార్కులకు గాను 928 మార్కులు సాధించిన ఎం జయశ్రీ కి 60, 000/- వేలరూపాయల విలువ గల ల్యాప్ టాప్ ను సోమవారం సాయంత్రం కళ్ళం ఫౌండేషన్ ప్రతినిధులు పెనుమాక గ్రామంలో పెనుమాక పిఎసిఎస్ చైర్మన్ కళ్ళం శివ గోవిందరెడ్డి, అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఇచ్చిన మాట ప్రకారం కళాశాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థినికి ల్యాప్ టాప్ అందజేస్తామని చెప్పిన మాట ప్రకారం నేడు విద్యార్థిని జయశ్రీకి ల్యాప్ టాప్ అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలోచదువు తున్న వారిని ప్రోత్సహించేందుకు ల్యాప్ టాప్ అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళ్ళం పౌండేషన్ సభ్యులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి,కళ్ళం శ్రీనివాస్ రెడ్డి,కళ్ళం చేతన్ రెడ్డి,కళ్ళం మహేశ్వర్ రెడ్డి, కళ్ళం వేణుగోపాల్ రెడ్డి,కళ్ళం షణ్ముఖ సంతోష్ రెడ్డి,కళ్ళం పిచ్చిరెడ్డి, కళ్ళం బాబు, తమ్మా లతీష్ రెడ్డి,జాన్ ప్రకాష్,కళాశాల ప్రిన్సిపల్ ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బి. రవికుమార్, రామచంద్ర రావు, శివ నాగరాజు, వరాచారి, సుహాసిని, సీతామహాలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.




## బీహార్ ఉప ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ విజయం అభినందనీయం



**విజయవాడ, సెంట్రల్ ఆగస్టు 3( మనం న్యూస్)**: బీహార్లోని బంకీపూర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో బీజేపీ కంచుకోటగా భావించే స్థానంలో ప్రశాంత్ కిషోర్ విజయం సాధించడం ప్రజల తీర్పునకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కొలనుకొండ శివాజీ అన్నారు. సోమవారం విజయవాడ కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.గత మూడు దశాబ్దాలుగా బీజేపీకి బలమైన పట్టున్న బంకీపూర్ నియోజకవర్గంలో ప్రశాంత్ కిషోర్ సుమారు 19 వేల ఓట్ల మెజారిటీతో గెలవడం ప్రజల మారుతున్న అభిప్రాయానికి సంకేతమని పేర్కొన్నారు. బీహార్ యువత తీర్పు అభినందనీయమన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్లమెంట్ లోపల, బయట కాంగ్రెస్ చేపట్టే ప్రజా ఉద్యమాలకు దేశ ప్రజలు మద్దతు ఇవ్వాలని శివాజీ పిలుపునిచ్చారు.